వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 131 విశాఖపట్నం, 02 మార్చి 2023 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టింగ్- డిటిపి- ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్- సీడ్ ఎడిటింగ్- మార్కెటింగ్- అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ కారకు సంప్రదించండి.
9393949345

ప్రపంచ పెట్టుబడుల సదస్సుకు చురుగ్గా ఏర్పాట్లు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక చొరవతో ఈ నెల 3, 4 తేదీల్లో విశాఖ పట్టణం వేదికగా జరగనున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయి. బుధవారం నాటికి ప్రధాన వేదికలన్నింటిలో 90 శాతం పనులు పూర్తయ్యాయి. మిగిలిన వాటిని పూర్తి చేసేందుకు అధికారులు, సిబ్బంది అహర్నిశలూ శ్రమిస్తున్నారు. గురువారం సాయంత్రం నాటికి అన్ని ప్రధాన వేదికలూ అందుబాటులోకి వచ్చేస్తాయని సంబంధిత ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున పేర్కొన్నారు. గ్లోబల్ సమ్మిట్ నిర్వహణలో భాగంగా రూ.100 కోట్లతో నగరంలోని రోడ్లను సుందరీకరిస్తున్నామని వెల్లడించారు. ఇదిలా ఉండగా రెండు రోజుల పాటు జరిగే సమ్మిట్ కు సంబంధించి జరుగుతున్న ఏర్పాట్లు, ప్రధాన వేదికలు, భోజన వసతులు, పార్కింగ్ సదుపాయాలు, మౌలిక వసతుల కల్పన తదితర విశేషాలను ఓ సారి తెలుసుకుందాం.

26 దేశాల నుంచి అతిరథ మహారథులు

సదస్సుకు 26 దేశాల నుంచి అతిథులు, పెట్టుబడిదారులు వచ్చేస్తున్నారు. ఈ మేరకు నగరంలో ఉన్న పలు హోటళ్లలో 750 పై చిలుకు గదులను ఇప్పటికే కేటాయించారు. ఇవి కాకుండా మరో వెయ్యి వరకు ప్రయివేటుగా కొంతమంది గదులను బుక్ చేసుకున్నారు. అతిథులను ఆయా హోటళ్ల నుంచి ప్రధాన వేదిక వద్దకు తీసుకొచ్చేందుకు నోడల్ ఆఫీసర్లను, ప్రత్యేక సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఇప్పటికే నియమించారు. అలాగే అతిథులు బస చేసే హోటళ్ల వద్ద అన్ని రకాల వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచనున్నట్లు జీవీఎంసీ జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున వివరించారు. అతిథుల్లో కొంతమంది ప్రత్యేక విమానాల్లో విశాఖపట్టణం ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. మరికొంత మంది ప్రత్యేక హెలికాప్టర్లలో ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకోనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి దిగేందుకు ఇతర హెలికాప్టర్లు దిగేందుకు సంబంధిత ఏర్పాట్లు ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో జరుగుతున్నాయి.

బుధవారం నుంచే ప్రారంభమైన రిజిస్ట్రేషన్ ప్రక్రియ

కళాశాల మైదానంలో పెట్టుబడిదారులు వచ్చే మెయిన్ ఎంట్రెన్స్ వద్ద రిజిస్ట్రేషన్ కౌంటర్ ఏర్పాటు చేశారు. అందులో 40 డెస్కులను ఏర్పాటు చేశారు. అందుకు తగ్గ నోడల్ అధికారులను, సిబ్బందిని కేటాయించారు. ఈ మేరకు బుధవారం నుంచే రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించినట్లు పరిశ్రమల శాఖ ఈడీ చెప్పారు. 1, 2వ తేదీల్లో స్థానికంగా ఉన్న పెట్టుబడుదారుల నుంచి వివరాలు సేకరించి రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వెంటనే ప్రత్యేక కిట్ అందజేస్తామని వివరించారు. అనంతరం వారికి కేటాయించిన స్టాలు, హాలును తెలియజేస్తారని వెల్లడించారు.

(మిగతా 2లో)

ప్రణాళికాబద్ధమైన నగరాల కోసం కృషి : ప్రధాని

విజయవాడ, (పీఐబీ): ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 'పట్టణ ప్రాంతాల అభివృద్ధి పట్ల ప్రణాళిక రచన లో శ్రద్ధ' అనే అంశం పై బడ్జెటు అనంతర కాలం లో ఏర్పాటైన ఒక వెబినార్ ను ఉద్దేశించి ప్రసంగించారు. యూనియన్ బడ్జెటు 2023 లో ప్రకటించిన కార్యక్రమాల ను ప్రభావశీలమైన విధంగా అమలు పర చడం కోసం ఉపాయాల ను మరియు సూచనల ను కోరుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న బడ్జెటు అనంతర వెబినార్ లు పన్నెండిటి లో ఈ వెబినార్ ఆరో వెబినార్ గా ఉంది.

వెబినార్ లో పాలుపంచుకొన్న వారిని ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, స్వాతంత్ర్యం అనంతరం దేశంలో ఇంతవరకు ప్రణాళిక యుక్తమైన నగరాలు ఒకటో లేదా రెండో మాత్రమే ఉండడం విచారకరం అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 75 సంవత్సరాలలో 75 ప్రణాళిక యుక్త నగరాల సు అభి వృద్ధి పరచడం అంటూ జరిగి ఉండి ఉంటే, ప్రపంచంలో భారతదేశం యొక్క స్థానం పూర్తి భిన్నం గా ఉండేది అని ఆయన అన్నారు. 21 వ శతాబ్దం లో భారతదేశం లో శరవేగం గా మా రుతున్నటువంటి వాతావరణం లో చక్కని ప్రణాళిక తో కూడిన నగరాలు ఏర్పడడం తక్షణా వసరం అని ప్రధాన మంత్రి పునరుద్ఘాటించారు. క్రొత్త నగరాల అభివృద్ధి మరియు ఇప్పటికే ఉన్న నగరాలలో సేవల ను ఆధునికీ కరించడం అనేవి రెండూ పట్టణ ప్రాం తాల అభివృద్ధి లో ప్రధానమైన విష యాలు అని ప్రధాన మంత్రి నొక్కి చెప్పా. దేశంలో ప్రతి ఒక్క బడ్జెటు లో పట్టణ ప్రాంతాల అభివృద్ధి కి ప్రాధాన్యాన్ని కట్టబెట్టడమైంది అని ప్రముఖంగా ప్రస్తా వించారు. పట్టణ ప్రాంతాల అభివృద్ధి కి సంబంధించినటువంటి ప్రమాణాల కు గాను ఈ సంవత్సరం బడ్జెటు లో 15,000 కోట్ల రూపాయల ప్రోత్సాహకాన్ని ప్రకటించిన సంగతిని ఆయన తెలియజేస్తూ, దీని వల్ల ప్రణాళిక యుక్త పట్టణీకరణ జోరు అందుకొంటుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

పట్టణ ప్రాంతాల అభివృద్ధిలో ప్రణాళిక రచన కు మరియు పరిపాలన కు ఉన్నటువంటి ప్రముఖ పాత్ర ను గురించి ప్రధాన మంత్రి పునరుద్ఘాటించారు. నగరాల కు సంబంధించినంత వరకు పేలవమైన రీతి లో ప్రణాళిక రచన గాని, లేదా ప్రణాళికలు సిద్ధం అయినప్పటికీ అమలు లో సరి అయిన జాగ్రత్తలు లోపించినా గాని భారతదేశం యొక్క అభివృద్ధి యాత్ర లో పెను సవాళ్ళు ఎదురుకావచ్చని ఆయన అన్నారు. స్థలపరమైన ప్రణాళిక రచన, రవాణా పరమైన ప్రణాళిక రచన, ఇంకా పట్టణ ప్రాంతాల లో మౌలిక సదుపాయాల కల్పన వంటి రంగాల లో తదేక శ్రద్ధ తో పని చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది అని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రాల లో అర్బన్ ప్లానింగు కు సంబంధించినటువంటి ఇకో-సిస్టమ్ ను ఏ విధంగా బలపరచాలి, ప్రైవేటు రంగంలో అందుబాటులో ఉన్న ప్రావీణ్యాన్ని ఏ విధంగా అర్బన్ ప్లానింగు లో సరి అయిన రీతి లో ఉపయోగించుకోవాలి అనే విషయాల తో పాటు ఒక కొత్త స్థాయి కి అర్బన్ ప్లానింగు ను తీసుకు పోయేటట్లు గా ఒక ఉత్కృష్ట కేంద్రాన్ని ఏ విధం గా అభివృద్ధి చేయాలి అనే మూడు ప్రధానమైన ప్రశ్నల పైన దృష్టి ని సారించవలసింది గా వెబినార్ లో పాలుపంచుకొన్న వారి కి ప్రధాన మంత్రి విజ్ఞప్తి చేశారు. అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు మరియు పట్టణాల స్థానిక సంస్థ లు ప్రణాళిక యుక్తమైనటువంటి పట్టణ ప్రాంతాలను తయారు చేయగలిగినప్పుడు మాత్రమే అభివృద్ధి చెందిన దేశం కోసం అవి వాటి వంతు తోడ్పాటుల ను అందించగలుగుతాయి అని ఆయన అన్నారు. "పట్టణ ప్రాంత సంబంధి ప్రణాళిక రచన అనేది అమృత కాలం లో మన నగరాల భవిష్యత్తు ను నిర్ధారిస్తుందిటీ మరి చక్కని ప్రణాళిక తో కూడిన

(మిగతా 2లో)

రూ.100 కోట్లతో నగర సుందరీకరణ పనులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అంతర్జాతీయ పారిశ్రామికవేత్తల సదస్సును విజయవంతంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్. ఏ మల్లికార్జున స్పష్టం చేశారు. రు.100 కోట్లతో పట్టణాన్ని సుందరంగా తీర్చి దిద్దుతున్నామన్నారు. ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో చేస్తున్న ఏర్పాట్లను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిఎస్ సదస్సుకు 26 దేశాల చెందిన 30 ఉన్నత పరిశ్రమల నుండి 8 వేల నుండి 9 వేల వరకు డెలిగేట్స్ హాజరవుతారని అంచనా వేస్తున్నట్లు వివరించారు. సదస్సు నిర్వహించడానికి 5 హాల్స్ ఏర్పాటు చేశామన్నారు. మెయిన్ హాలు, రెక్రియేషన్ హాలు, రిజిస్ట్రేషన్ హాలు, సీఎంఓకు ప్రత్యేకంగా ఒక హాల్ ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. 1వ తేదీ సాయంత్రానికే ఏర్పాట్లు పూర్తి చేసి, రెండో తేదీన విద్యుత్ శాఖ ,రహదారులు భవనాలు, అగ్నిమాపక శాఖ అనుమతులతో డ్రైరన్ నిర్వహిస్తామని చెప్పారు. డెలిగేట్స్ కోసం 400 కార్లు, 500 రూమ్స్ ఏర్పాటు చేశామన్నారు. విశాఖపట్నం విశిష్టత, గొప్పతనాన్ని చాటి చెప్పే విధంగా బ్రోచర్లు ముద్రించామని, పర్యాటక ప్రాంతాల్లో గైడ్స్ ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎ.యు. ప్రాంగణంలో మూడు హెలిప్యాడ్స్ ఏర్పాటు చేయడమైనదని, సదస్సుకు వచ్చే వారికి విమానాశ్రయంలో ఎలాంటి ఆసౌకర్యం కలుగకుండా తగు ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సీపీ శ్రీకాంత్, జిల్లా జాయింట్ కలెక్టర్ కెయస్ విశ్వనాథన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వంట గ్యాస్ ధర భారీగా పెంపు

న్యూఢిల్లీ: సామాన్యులకు కేంద్ర ప్రభుత్వం షాక్ ఇచ్చింది. గృహ వినియోగ గ్యాస్‌తో పాటు కమర్షియల్ గ్యాస్ ధరలను చమురు కంపెనీలు భారీగా పెంచాయి. గృహ వినియోగ వంట గ్యాస్‌పై రూ.50 పెంచాయి. వాణిజ్య సిలిండర్‌పై రూ. 350.50 పెరిగింది. పెరిగిన ధరలు బుధవారం నుంచి అమలులోకి వస్తాయని తెలిపాయి. పెరిగిన ధరలతో డొమెస్టిక్ సిలిండర్ ధర దేశ రాజధానిలో రూ. 1,103కు చేరింది. వాణిజ్య సిలిండర్ ధర రూ.2,119కి పెరిగింది. హైదరాబాద్‌లో

(మిగతా 2లో)

ముంబై ఎయిర్ పోర్టులో డ్రగ్స్; సబ్బుల్లో 25కోట్ల విలువైన కొకైన్ పట్టుకున్న డీఆర్ఐ

భారతదేశంలో డ్రగ్స్ అక్రమ రవాణాపై డిఆర్ఐ, నార్కోటిక్స్ అధికారులు, ఎయిర్ పోర్ట్ లలో కస్టమ్స్ అధికారులు ఎక్కడికక్కడ ఉక్కుపాదం మోపుతున్నా డ్రగ్స్ దందా చాప కింద నీరులాగా సాగుతూనే ఉంది. తాజాగా ముంబైలోని చత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో డైరెక్టర్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ ముంబై జోనల్ యూనిట్ అధికారులు ఒక ప్రయాణికుడు అక్రమంగా తరలిస్తున్న 2.58 కిలోల కొకైన్ ను స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు 25 కోట్ల వరకు ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

భారతదేశంలోని ముంబైకి మాదకద్రవ్యాల అక్రమ రవాణా జరుగుతుందని ఇంటెలిజెన్స్ అధికారులకు వచ్చిన సమాచారం మేరకు, ముంబై అంతర్జాతీయ విమానాశ్రయంలో డిఆర్ఐ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఇథియోపియా అడిస్ అబాబా నుండి వచ్చిన వ్యక్తి ట్రాలీ బ్యాగ్ లో 12 సబ్బులను అనుమానాస్పదంగా గుర్తించి తనిఖీ చేసిన డిఆర్ఐ అధికారులు అందులో డ్రగ్స్ ఉన్నట్టు గుర్తించారు.

ఇద్దరు అరెస్ట్ 25 కోట్ల విలువ చేసే కొకైన్ సోప్ బార్ల ద్వారా అక్రమ రవాణా చేయడానికి ప్రయత్నిస్తున్నట్టు గుర్తించి, ఆ వ్యక్తితో పాటు అతనికి సహాయకుడిగా ఉన్న మరో వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. డ్రగ్స్ ను పైతం స్వాధీనం చేసుకున్నారు. అయితే అతను ఎక్కడి నుంచి డ్రగ్స్ ను ఎక్కడికి

(మిగతా 2లో)



జిల్లాలో ప్రారంభమైన శాశ్వత లోక్ అదాలత్

విజయనగరం: సత్వర న్యాయం పొందేందుకు ఉమ్మడి జిల్లాల ప్రజలకు శాశ్వత లోక్ అదాలత్ ఎంతగానో ఉపయోగపడుతుందని ప్లాపన్ (పర్మనెంట్ లోక్ అదాలత్ ఫర్ పబ్లిక్ యుటిలిటీ సర్వీసెస్) ఛైర్మన్ గరికిన దుర్గయ్య చెప్పారు. ఉచితంగా, వేగంగా న్యాయం పొందేందుకు ఇదొక ఉత్తమ వేదికగా ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి విజయనగరం జిల్లాకు శాశ్వత లోక్ అదాలత్ స్థానిక జిల్లా కోర్టు సముదాయంలో బుధవారం ప్రారంభమయ్యింది.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ప్లాపన్ ఛైర్మన్ దుర్గయ్య మాట్లాడుతూ, 2002లో ఎపి స్టేట్ లీగల్ సెల్ అథారిటీ ఏర్పాటు చేసినప్పుడు, విజయనగరం జిల్లాతోపాటు మరో మూడు జిల్లాల్లో శాశ్వత లోక్ అదాలత్‌లను ఏర్పాటు చేయలేదని చెప్పారు. ఇటీవలే జిల్లాకు మంజూరైన శాశ్వత లోక్ అదాలత్‌ను, ఉమ్మడి జిల్లా ప్రాతిపదికగా బుధవారం నుంచి ప్రారంభించినట్టు తెలిపారు. న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి సాధారణంగా మూడునెలలకోసారి జాతీయ లోక్ అదాలత్‌లను నిర్వహించడం జరుగుతుందని, కానీ ఈ శాశ్వత లోక్ అదాలత్‌లో కొత్త కేసులను మాత్రమే విచారణ చేస్తామని చెప్పారు. ఇక్కడ విచారించే కేసుల్లో రాజీ కుదరకపోతే, తుది తీర్పు కూడా ఇక్కడే ఇవ్వడం జరుగుతుందని, మరో న్యాయస్థానాన్ని ఆశ్రయించే అవకాశం లేదని స్పష్టం చేశారు. బాధితులు లేదా సాధారణ పౌరులు న్యాయవాది ద్వారా గానీ, లేదా నేరుగా గానీ తమను ఆశ్రయించి, న్యాయం పొందవచ్చునని తెలిపారు. ఇదే అంశానికి సంబంధించి వారు ఇంతకుముందు ఇతర కోర్టుల్లో కేసు వేయలేదని నిర్ధారించవలసి ఉంటుందన్నారు. ప్రధానంగా పది రకాల ప్రభుత్వ, ప్రభుత్వేతర ప్రజా సేవలకు సంబంధించి, తమను ఆశ్రయించవచ్చునని తెలిపారు. రోడ్డు, జల, వాయు మార్గాల ద్వారా జరిగే వస్తు, మానవ రవాణా,, పోస్టల్, టెలిగ్రాఫ్, టెలిఫోన్, విద్యుత్, నీటి సరఫరా, శానిటేషన్ పనులు, ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రి సేవలు, ఇన్సూరెన్స్, బ్యాంకింగ్, ఇతర ఆర్థిక సంస్థల సేవలు, విద్య, విద్యాసంస్థలు, హౌసింగ్, రియల్ ఎస్టేట్ సేవలు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకానికి సంబంధించి ఈ శాశ్వత లోక్ అదాలతను ఆశ్రయించవచ్చునని వివరించారు. వీటిలో పరిహారం సుమారు కోటి రూపాయలు వరకు అవకాశం ఉన్నకేసులు తమ పరిధిలోకి వస్తాయని శాశ్వత లోక్ అదాలత్ ఛైర్మన్ దుర్గయ్య తెలిపారు.

విలేకర్ల సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవల సంస్థ కార్యదర్శి బిహెచ్‌పి లక్ష్మీకుమారి పాల్గొన్నారు.

12 వ వార్డు లో జగనన్న పెన్షన్స్ అందజేత

అరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 12 వార్డులో వృద్ధాప్యం పింఛన్లను వార్డు కార్పొరేటర్ అక్క రమా ని రోహిణి రామన్ ఆదేశాల మేరకు 12వ వార్డు వైసిపి అధ్యక్షుడు కన్నేటి సుబ్బారెడ్డి సచివాలయం సిబ్బందితో కలిసి పింఛన్లు బుధవారం అందజేశారు. ప్రతి నెల ఒకటవ తేదీన పెన్షన్ అందజేయడంతో ఆ ప్రాంత వాసులు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.

విశాఖ సమాచారమ్
చదవండి చదివించండి
సెల్: 9393949345

పంచాంగం

గురువారం 02-03-2023
శుభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం శిశిర రుతువు
ఫాల్గుణ మాసం

తిథి : శు. నవమి తె. 06.19
నక్షత్రం : రోహిణి ఉ. 10.19
వర్జ్యం : సా. 04.19 ల 06.01 వ

సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607

13 వ వార్డు లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

అరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 13 వార్డు పరిధి, పాండురంగాపురం లో వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ కి మద్దతుగా విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల ప్రతి ఇంటికి వెళ్లి మొదటి ప్రాధాన్యతగా ఓటు వేసి విద్యావంతుడు సీతం రాజు సుధాకర్ ని గెలిపించవలసిందిగా కోరారు .

ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు కెల్ల సత్యనారాయణ మహిళా అధ్యక్షురాలు శిరీష, సచివాలయ కన్వీనర్లు వైయస్సార్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు, లోకేష్ సభల్ని అడ్డుకోవట్లేదు

ఏపీలో జీవో నంబర్ 1 అమల్లోకి వచ్చాక పోలీసులు విపక్ష నేతల సభలపై కొరడా ఝుళిపిస్తున్నారు. రోడ్డుపై బహిరంగసభ పెడితే చాలు ఆంక్షలు అమలు చేసి అడ్డుకుంటున్నారు. తాజాగా అనపర్తిలో చంద్రబాబు సభను పోలీసులు అడ్డుకున్న తీరు రాష్ట్రంలో విమర్శలకు తావిచ్చింది. ఈ నేపథ్యంలో డీజీపీ దీనిపై స్పందించారు.

అనంతరం మీడియాతో మాట్లాడిన డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి.. విపక్షాల సభలకు పోలీసులు కల్పిస్తున్న అడ్డంకులపై స్పందించారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాల గొంతుక మేమెందుకు నొక్కుతామని ఆయన ఎదురు ప్రశ్నించారు. పోలీసులు నిర్దేశించిన ప్రకారం ఖాళీ స్థలాల్లోనే బహిరంగసభలు పెట్టుకోవాలని ఆయన సూచించారు. ఇరుకైన ప్రదేశాల్లో సభలకు అనుమతివ్వమన్నారు. అనపర్తి ఘటనలపై నమోదైన కేసులపై వివరాలు దర్యాప్తు పూర్తయ్యాక వెల్లడిస్తామన్నారు. కాలేజిల్లో గంజాయి అమ్మకాలపై నిఘా పెట్టినట్లు డీజీపీ తెలిపారు.

ఏపీలో జీవో నంబర్ 1 అమల్లోకి వచ్చాక పోలీసులు విపక్ష నేతల సభలపై కొరడా ఝుళిపిస్తున్నారు. రోడ్డుపై బహిరంగసభ పెడితే చాలు ఆంక్షలు అమలు చేసి అడ్డుకుంటున్నారు. తాజాగా అనపర్తిలో చంద్రబాబు సభను పోలీసులు అడ్డుకున్న తీరు రాష్ట్రంలో విమర్శలకు తావిచ్చింది. ఈ నేపథ్యంలో డీజీపీ దీనిపై స్పందించారు.

ఆ వర్గం టీడీపీకే మద్దతుగా సమీకరణాలు మారుతున్నాయి

మంత్రి ధర్మాన ప్రసాద రావు కీలక వ్యాఖ్యలు చేసారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా అంతా ఏకతాటిపై నిలవాలని మంత్రి పిలుపు నిచ్చారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ ను అనూహ్య మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎవ్వరైనా ఏ స్థానిక ప్రతినిధి అయినా పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా పనిచేస్తే వెంటనే చర్యలు తప్పవని స్పష్టం చేసారు. వెంటనే పార్టీకి తెలిసి పోతుందన్నారు. ఉత్తరాంధ్ర పట్టభద్రులంతా వైసీపీతోనే ఉన్నారని ధీమా వ్యక్తం చేసారు. విశాఖను రాజధానిగా చేయాలన్న ప్రయత్నం ముఖ్యమంత్రి చేస్తున్నారని చెప్పుకొచ్చారు. చదువుకున్న వారు ఎవరైనా వైసీపీకే ఓటు వస్తారని మంత్రి ధర్మాన విశ్లేషించారు.

ఎన్నికలకు సిద్ధం అవుతున్న వేళ ఇది కీలక సమయంగా ధర్మాన పేర్కొన్నారు. ఉత్తరాంధ్రలో రాజకీయంగా సామాజిక వర్గాలకు దక్కుతున్న ప్రాధాన్యతలను ప్రస్తావించారు. యాదవులకు చట్ట సభల్లో ప్రాధాన్యం ఇవ్వడం ఈ సారి ప్రత్యేకమని చెప్పారు. యాదవులు 83 నుంచి టీడీపీ కే మద్దతుగా ఉన్నారన్నారు. 1999,2004,2009,2014 ఎన్నికల వరకూ నాటి వైయస్ హయాం నుంచి నేటి జగన్ పాలన వరకూ క్రమ క్రమంగా యాదవులు మద్దతిస్తున్నారని విశ్లేషించారు. 1983 నుంచి 2019 వరకూ టీడీపి యాదవులకు శ్రీకాకుళం జిల్లా నుంచి అవకాశం ఇవ్వలేదన్నారు. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో నాలుగో పెద్ద కమ్యూనిటీ యాదవులు. కాపు, కాళింగ, వెలమ, తరువాత యాదవ ఇవే కీలక సామాజిక వర్గాలుగా వివరించారు. ప్రస్తుత మండలి ఎన్నికలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేసారు. ఇదేవిధంగా రానున్న అసెంబ్లీ ఎన్నికల్లోనూ విజయ ధంకా మోగించాలని పిలుపు నిచ్చారు.

(మొదటి పేజీ తరువాయిలు)

ప్రపంచ పెట్టుబడుల సదస్సుకు చురుగ్గా ఏర్పాట్లు

4 వేల మంది అతిథులకు సరిపడా డైనింగ్ ఏరియా

ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో రూపుదిద్దుకుంటున్న ప్రధాన వేదికల్లో డెలిగేటెడ్ డైనింగ్ ఏరియా ఒక్కటి. ఇక్కడ సుమారు 4వేల మంది కూర్చొని భోజనం చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, సంబంధిత ఏర్పాట్లు చేస్తున్నామని పరిశ్రమల శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వివరించారు. ప్రపంచం నలుమూలల నుంచి విచ్చేస్తున్న అతిథులను దృష్టిలో ఉంచుకొని అన్ని రకాల మెనూలూ తయారు చేయిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఆంధ్ర ప్రదేశ్ సంప్రదాయ వంటకాలను కూడా చేయిస్తున్నట్లు ఈడీ పేర్కొన్నారు.

రెండో హాలులో వివిధ కంపెనీలకు చెందిన స్టాళ్లు

ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో రూపుదిద్దుకుంటున్న వేదికల్లో మూడోది అన్ని రకాల కంపెనీలకు, సదస్సులకు చెందిన సెమినార్లు నిర్వహించేందుకు ఉద్దేశించినది. ఇక్కడ అన్ని దేశాలు, దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన కంపెనీలు, పెట్టుబడిదారులు చర్చలు సాగిస్తారు. అధికారికంగా సెమినార్లు నిర్వహిస్తారు. ఎంవోయులు, పెట్టుబడి ప్రాజెక్టులకు సంబంధించి నిర్ణయాలు ఇక్కడే తీసుకుంటారు. దీనికి సమీపంలో ఉన్న మెయిన్ సెమినార్ హాలులో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మొదటి రోజు ప్రసంగిస్తారు. సదస్సు ఉద్దేశాలను తెలుపుతూ ప్రారంభోపన్యాసం చేసే మొదటి రోజు కార్యక్రమాలను ప్రారంభిస్తారు. ఈ మేరకు మెయిన్ హాలు చుట్ట సిట్టింగ్ ఏరేంజమెంట్స్, సుందరీకరణ పనులు ప్రత్యేక నిపుణుల ఆధ్వర్యంలో జరుగుతున్నాయి.

ఏపీ పెవిలియన్ పేరుతో ప్రత్యేక ఎగ్జిబిషన్

ముఖ్యమంత్రికి కేటాయించిన ప్రత్యేక వేదికకు సమీపంలో ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో మద్దిలపాలెం వైపు సుమారు 137 స్టాళ్లతో ప్రత్యేక ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తున్నారు. వీటిలో స్టార్టప్ జోన్లు, కంట్రీ ఎరినా, రెన్యువబుల్ ఎనర్జీ, హ్యాండ్లూమ్స్ - టెక్స్టైల్స్, టూరిజం, ఆటో & ఏర్క్రాఫ్ట్ స్పేస్, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఫార్మా, హెల్త్, ఇన్ఫ్రాస్ట్రక్చర్, లాజిస్టిక్స్, అగ్రికల్చర్, ఫుడ్ ప్రాసెసింగ్, ఎరువులు, పెట్రోలియం ఉత్పత్తులకు సంబంధించిన స్టాళ్లు ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రత్యేకంగా మారిటైం ఇన్ఫ్రాస్ట్రక్చర్, పోర్టు ఇండస్ట్రీస్, ఎం.ఎస్.ఎం.ఈ. కార్పొరేషన్ పరిధిలో నడిచే కంపెనీలు, ఏపీఐఐసీ పరిధిలో ఉండే కంపెనీలు, గ్రామ సచివాలయాలు, పాఠశాల విద్య, పట్టణ ప్రణాళిక, పంచాయతీ రాజ్, స్కిల్ డెవలప్మెంట్ తదితర అంశాలకు సంబంధించిన అంశాలు ప్రదర్శనలో ఉంటాయని సమన్వయ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ వెల్లడించారు.

సభా స్థలంలో ముఖ్యమంత్రి ఉండేందుకు ప్రత్యేక బస

ఈ నెల 3, 4 తేదీల్లో ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో జరగనున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఉండేందుకు సభా ప్రాంగణంలోనే ప్రత్యేక బస ఏర్పాటు చేస్తున్నారు. మెయిన్ సమినార్ హాలుకు అనుసంధానంగా ఈ వేదికను రూపొందిస్తున్నారు. ఇక్కడే ముఖ్య అతిథులు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు కూడా వేచి ఉంటారు. సదస్సుకు సంబంధించిన వివరాలు అందించేందుకు వీలుగా ముఖ్యమంత్రి ఉండే వేదికలోనే మీడియా వ్యక్తులకు ప్రత్యేక చోటు కేటాయించనున్నారు. మీడియా పీపుల్ కూర్చునేందుకు వీలుగా సీటింగ్ ఏర్పాట్లు చేస్తున్నారు. మీడియా బ్రీఫింగ్ కేంద్రం కూడా ఏర్పాటు చేస్తున్నారు. దీనికి సంబంధించి టైమ్స్ నౌ బృందం, సమాచార శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది.

ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు ప్రత్యేక బృందాలు

సదస్సుకు చెందిన ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు జిల్లా అధికారులు, పరిశ్రమల శాఖ అధికారులతో కూడిన ప్రత్యేక బృందాలను నియమించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ, భోజన ఏర్పాట్లు, సెమినార్లు, ఎగ్జిబిషన్ కు సంబంధించిన ఏర్పాట్లు ఈ బృందాలు పర్యవేక్షిస్తాయి. ఇతర దేశాల నుంచి వచ్చే అతిథులు, రాష్ట్ర ముఖ్యమంత్రి సభా ప్రాంగణానికి చేరుకునేలా ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేశారు. అతిథులకు ఎంవీఐపీ మార్గా ఆడిటోరియం రోడ్డు నుంచి సాధారణ పెట్టుబడిదారులకు, ఇతర అధికారులకు ఇంజనీరింగ్ కళాశాల వసతి గృహాల సముదాయాల వద్ద మెయిన్ గేటు ఏర్పాటు చేశారు. మెయిన్ గేటులో నుంచి లోపలికి వచ్చిన వారిని తనిఖీ చేసిన అనంతరం రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిర్వహిస్తారు. అధికారులతో పాటు ఈవెంట్ మేనేజ్మెంట్లకు చెందిన ప్రయివేటు వ్యక్తులు కూడా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. కేపీఎంజీ, సీఐఐ, ఈఐటీ తదితర సంస్థలతో పాటు, టైమ్స్ నౌ సంస్థ కూడా ఏర్పాట్లలో భాగస్వామ్యం అయ్యాయి.

ప్రణాళికాబద్ధమైన నగరాల కోసం కృషి : ప్రధాని

నగరాలు మాత్రమే భారతదేశం యొక్క భవిష్యత్తు నుం భాయం చేయగలుగుతాయి"అని ప్రధాన మంత్రి అన్నారు. ఒక మెరుగైన ప్రణాళిక రచన ఉన్నప్పుడే మన నగరాలు శీతోష్ణ స్థితి సంబంధి ఆటుపోటుల ను తట్టుకొనే విధం గాను, నీటి విషయం లో సురక్షితం గాను ఉండగలుగుతాయి అని కూడా ఆయన అన్నారు.

జిబిఎస్ అండ గా ఉండేటటువంటి మాస్టర్ ప్లానింగ్, వేరు వేరు రకాల తో కూడినటువంటి ప్రణాళిక రచన ఉపకరణాల ను అభివృద్ధిపరచడం, నైపుణ్యం కలిగినటువంటి మానవ వనరులు మరియు సామర్థ్యాల పెంపుదల వంటి రంగాల లో నిపుణులు వారు పాదించగలిగినటువంటి భూమిక ఏమిటి అనే దానితో పాటు సరిక్రాత్త ఆలోచనల తో ముందుకు రావాలని ప్రధాన మంత్రి అభ్యర్థించారు. నిపుణుల యొక్క ప్రాయిణ్య పట్టణ ప్రాంతాల స్థానిక సంస్థల కు ఎంతో అవసరం, మరి ఈ విధం గా అనేక అవకాశాలు అందివస్తాయి అని ఆయన అన్నారు.

నగరాల అభివృద్ధి లో రవాణా సంబంధి ప్రణాళిక రచన అనేది ఒక ముఖ్యమైన అంశం అని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు. మన నగరాల లో గతిశీలత అనేది ఎటువంటి అంతరాయాల కు తావు లేనటువంటిది గా ఉండాలి అని ఆయన అన్నారు. 2014 వ సంవత్సరాని కి పూర్వ కాలం లో దేశం లో మెట్రో కనెక్టివిటీ ని గురించి ప్రధాన మంత్రి ప్రముఖం గా ప్రస్తావిస్తూ, ఇప్పుడున్న ప్రభుత్వం అనేక నగరాల లో మెట్రో రైల్ సదుపాయాన్ని అందించే విషయం లో కృషి చేసిందని, మరి మెట్రో నెట్ వర్క్ కనెక్టివిటీ పరం గా చూసినప్పుడు అనేక దేశాల ను అధిగమించిందని పేర్కొన్నారు. మెట్రో నెట్ వర్కు ను పటిష్ట పరచవలసిన అవసరాన్ని ఆయన ఉద్ఘాటిస్తూ, సంధాన సదుపాయాన్ని ప్రజలందరి కీ సమకూర్చాలి అన్నారు. నగరాల లో రహదారుల విస్తరణ, గ్రీన్ మొబిలిటీ, ఎత్తు గా నిర్మించినటువంటి రహదారులు మరియు చౌరస్తా ల మెరుగుదల వంటి చర్యల ను రవాణా సంబంధి ప్రణాళిక రచన లో ఒక భాగం గా తప్పక చేర్చవలసింది అని కూడా ఆయన అన్నారు.

"భారతదేశం తన చక్రీయ ఆర్థిక వ్యవస్థ ను పట్టణ ప్రాంతాల అభివృద్ధి కి ఒక మూలాధారం గా తీర్చిదిద్దుతోంది" అని ప్రధాన మంత్రి అన్నారు. మన దేశం లో నిత్యం బ్యాటరీ సంబంధి వర్థ పదార్థాలు, విద్యుత్తు సంబంధి వ్యర్థ పదార్థాలు, వాహనాల కు సంబంధించిన వ్యర్థ పదార్థాలు, వాహనాల చక్రాలు మరియు పచ్చిఎరువు కు సంబంధించిన వ్యర్థాలు వంటి పట్టణ ప్రాంతాల లో ఉత్పన్నం అవుతున్న వ్యర్థ పదార్థాలు వేల టన్నుల కొద్దీ ఉంటున్నాయి అని వివరించారు. 2014 వ సంవత్సరం లో 14 నుండి 15 శాతం చెత్త ను మాత్రమే శుద్ధి చేయడం తో పోల్చి చూస్తే ప్రస్తుతం 75 శాతం వ్యర్థాల ను శుద్ధి చేయడం జరుగుతోంది అని ఆయన తెలియ జేశారు. ఈ విధమైనటువంటి చర్య ను ఇదివరకు తీసుకొని ఉండి ఉంటే గనుక భారతదేశం లోని నగరాల అంచు ప్రాంతాల లో చెత్త చెదారం గుట్టలు గుట్టలు గా పేరుకుపోయి ఉండేది కాదు అని ఆయన అన్నారు. వ్యర్థ పదార్థాల శుద్ధి ప్రక్రియ ద్వారా నగరాల కు చెత్త కుప్పల బారి నుండి విముక్తి ని కల్పించే కృషి సాగుతోంది అని ప్రధాన మంత్రి చెప్పా, ఇది అనేక పరిశ్రమల కు రీసైకిలింగ్ మరియు సర్క్యులారిటీ సంబంధి అవకాశాల ను విస్తారం గా అందించనుందన్నారు. ఈ రంగం లో విశేషం గా పాటుపడుతున్నటువంటి స్టార్ట్-అప్స్ కు సమర్థన ను అందించవలసింది గా ప్రతి ఒక్కరి కీ ఆయన విజ్ఞప్తి చేశారు. వ్యర్థాల నిర్వహణ తాలూకు స్తోమత ను విలైనంత ఎక్కువ స్థాయి కి పరిశ్రమలు తీసుకు పోవాలి అని ఆయన నొక్కివెప్పారు. అమృత్ పథకం సఫలం కావడం తో నగరాల లో స్వచ్ఛమైన త్రాగునీటి ని సరఫరా చేయడం కోసం అమృత్ 2.0 ను ప్రవేశపెట్టడం జరిగింది అని ఆయన వెల్లడించారు. జలం మరియు మురుగునీటి కి సంబంధించినంత వరకు సాంప్రదాయక నమూనా కంటే ఒక అడుగు ముందుకు వేసి తగిన ప్రణాళికల ను రచించడం ముఖ్యం అని కూడా ప్రధాన మంత్రి చెప్పారు. ఒకసారి ఉపయోగించిన నీటి ని శుద్ధి పరచి కొన్ని నగరాల లో పారిశ్రామిక ఉపయోగం కోసం పంపడం జరుగుతోంది అని ఆయన అన్నారు.

రెండో అంచె నగరాల లో మరియు మూడో అంచె నగరాల లో అర్బన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, ఇంకా ప్లానింగ్ లలో పెట్టుబడి ని పెంచవలసిన అవసరం ఎంతైనా ఉంది అని ప్రధాన మంత్రి చెప్పా, ఆర్కిటెక్చర్ కావచ్చు, జీరో డిఫెక్టివ్ మాడల్ కావచ్చు, ఎనర్జీ తాలూకు నెట్ పాజిటివిటి కావచ్చు, భూమి ని వినియోగించుకోవడం లో దక్షత కావచ్చు, ట్రాంజిట్ కారిడార్స్ కావచ్చు లేదా సార్వజనిక సేవల లో ఎఐ ని ఉపయోగించడం వంటి ప్రమాణాలు కలిగి ఉండే విధం గా మన భావి నగరాల కోసం కొత్త పారామీటర్స్ ను ఏర్పరచాలి అని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు. ఆట స్థలాలు, బాలల కు సైకిల్ నడిపేందుకు ప్రత్యేకమైన మార్గాల వంటి అవసరాల ను తీర్చడం అనేది పట్టణ ప్రాంత ప్రణాళిక రచన లో భాగం కావాలి అని కూడా ఆయన అన్నారు.

"ప్రభుత్వం అమలుపరుస్తున్న విధానాలు మరియు ప్రణాళికలు నగర ప్రాంతాల ప్రజల జీవనాన్ని సరళతరం చేయాలిబి అంతే కాకుండా, వారు స్వీయ పురోగతి ని సాధించేందుకు కూడాను అవి సాయపడాలి" అని ప్రధాన మంత్రి అన్నారు. ఈ సంవత్సరం బడ్జెట్ లో పిఎమ్-ఆవాస్ యోజన కోసం దాదాపు గా 80,000 కోట్ల రూపాయల ను ఖర్చు చేయాలని ప్రభుత్వం కంకణం కట్టుకొన్న సంగతి ని గురించి ఆయన తెలియజేస్తూ, ఒక ఇంటి నిర్మాణం కొనసాగుతున్నప్పుడల్లా సిమెంటు, ఉక్కు, రంగులు మరియు గృహోపకరణాల కు సంబంధించిన పరిశ్రమలు ఉత్తేజాన్ని అందుకొంటాయన్నారు. పట్టణాభివృద్ధి రంగం లో భావికాల పు సాంకేతిక విజ్ఞానం యొక్క పాత్ర అంతకంతకు పెరుగుతూ పోతున్న అంశం గురించి ప్రధాన మంత్రి వివరిస్తూ, ఈ దిశ లో ఆలోచనల ను చేస్తూ సత్వర కార్యాచరణ కు నడుం బిగించవలసిందిగా స్టార్ట్-అప్స్ కు, పరిశ్రమ కు విజ్ఞప్తి శారు. "అందుబాటు లో ఉన్న అవకాశాల తాలూకు ప్రయోజనాల ను సద్వినియోగ పరచుకోవడం తో పాటు కొత్త అవకాశాల కు ఆస్కారాన్ని కల్పించేటటువంటి వాటిని కూడా పూర్తి గా వినియోగించుకోవాలి. దీర్ఘకాలం పాటు చెక్కుచెదరక నిలచి ఉండేటటువంటి గృహాల ను రూపొద్దడం కోసం అనుసరించదగిన సాంకేతిక విజ్ఞానం మొదలుకొని ఏకం గా ఆ తరహా నగరాల ను నిర్మించడం వరకు కొత్త కొత్త పరిష్కార మార్గాల ను మనం కనుగొనవలసి ఉంది" అని చెప్పా ప్రధాన మంత్రి తన ప్రసంగాన్ని ముగించారు.

వంట గ్యాస్ ధర భారీగా పెంపు

గృహ వినియోగ సిలిండర్ ధర రూ.1175కి చేరింది. డొమెస్టిక్ గ్యాస్ లిండర్ ధర దాదాపు ఎనిమిది నెలల తర్వాత రూ.50 పెరిగింది. గత ఏడాది జూలై నుంచి ధరలు స్థిరంగా కొనసాగుతూ వచ్చాయి. ఇప్పటికే పెరిగిన ధరలతో సామాన్యులు విలవిలలాడుతుండగా.. తాజాగా పెరిగిన ధరలతో మరింత భారంపడనున్నది.

ముంబై ఎయిర్ పోర్టులో డ్రగ్స్: సీజ్‌లో 21కోట్ల విలువైన కొకైన్ పేట్టుకున్న డీలర్‌పై

తీసుకు వెళుతున్నారు? ఎవరికి ఆ డ్రగ్స్ ను చేరవేయబోతున్నారు? అన్నది డిఆర్ఐ అధికారులు క్రుణ్ణంగా దర్యాప్తు చేస్తున్నారు.

ఒకే నెలలో ముంబై ఎయిర్ పోర్ట్ లో రెండో ఘటన ఇదిలా ఉంటే ఫిబ్రవరి నెల ప్రారంభంలో కూడా అదిస్ అబాబా నుండి ముంబై కి వచ్చిన ఒక భారతీయ వ్యక్తి 3,360 గ్రాముల కొకైన్ ను అక్రమ రవాణా చేసే ప్రయత్నం చేశారు. అప్పుడు కూడా డిఆర్ఐ అధికారులు ముంబై ఎమానాశ్రయంలో డ్రగ్స్ స్మగ్లర్లను అరెస్ట్ చేశారు. అప్పుడు కూడా ఇదే తరహాలో 33 కోట్ల 60 లక్షల విలువైన కొకైన్ ను గుర్తించారు. అధికారుల కళ్ళు కప్పి, ఎవరికి పట్టు పడకుండా ముంబై కేంద్రంగా డ్రగ్స్ మాఫియా డ్రగ్స్ తరలిస్తున్నట్టుగా ఇటీవల పట్టు పడుతున్న అనేక కేసులను బట్టి తెలుస్తుంది.

విశాఖ సమాచారమ్
గురువారం 02-03-2023

ఢిల్లీ పాత మద్యం పాలసీ

750ఎంఎల్ టోకు ధర రూ. 166.73
ఎక్సైజ్ డ్యూటీ 223.88
VAT రూ. 106.00
రిటైలర్ కమీషన్ రూ. 33.39
రూ. 530.00
కేజ్రీవాల్ కొత్త మద్యం పాలసీని మార్చి 2022లో అమలు చేశారు
750ఎంఎల్ టోకు ధర : 188.41
ఎక్సైజ్ డ్యూటీ 1.88
VAT 1% 1.90
రిటైలర్ మార్జిన్ : 363.27
అదనపు ఎక్సైజ్ : 4.54
MRP ?560.00

ఇలా పాత మద్యం పాలసీలో ఒక సీసాపై ప్రభుత్వానికి వచ్చే ఆదాయం 329.89, కొత్త మద్యం పాలసీలో 8.32 మాత్రమే. అంటే, కొత్త పాలసీ వల్ల ప్రభుత్వానికి ఒక్కో సీసా 321.57 నష్టం. పాత పాలసీలో రిటైలర్ కమీషన్ 33.39 అయితే కొత్త పాలసీలో రిటైలర్ కమీషన్ కొన్ని నెలలకు రూ. 363.27, అంటే రిటైలర్‌కు ఒక్కో బాటిల్‌కు 330.12 లాభం.

ఇక్కడ చూస్తే, ఒక్కో బాటిల్‌కు ప్రభుత్వం ఎంత నష్టపోతుందో, చిల్లర వర్తకులకు ప్రయోజనం చేకూర్చినట్లు స్పష్టమవుతోంది. సుసు %డ% కేజు అనే తెలివిగల కొత్త పాలసీని రూపొందించడం ద్వారా తయారీదారులు/చిల్లర వ్యాపారులకు ఎంత ప్రయోజనం చేకూరిందో ఇప్పుడు అర్థం చేసుకోవచ్చు.

ఇప్పుడు ఈ ప్రయోజనం తయారీదారుకు ఎలా చేరింది, కొత్త విధానంలో, తయారీదారులు రిటైల్‌లో దుకాణాలను తెరవడానికి అనుమతించారు (నిబంధనల ప్రకారం ఇది తప్పు).

ఇప్పుడు అమ్మకాల గణాంకాలను కూడా చూడండి.

పాత పాలసీలో నెలకు ~ 132 లక్షల లీటర్ల మద్యం అమ్మకాలు జరుగుతుండగా, కొత్త పాలసీలో నెలకు 245 లక్షల లీటర్ల మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. ఈ అమ్మకాన్ని పెంచడానికి, మద్యపానం వయస్సు 18 సంవత్సరాలకు తగ్గించబడింది మరియు ఉదయం 3 గంటల వరకు సమయం పెంచబడింది !!! డ్రై డేస్‌ను 31 నుండి 3 రోజులకు తగ్గించారు..... తద్వారా మద్యపానం గరిష్టంగా పెరుగుతుంది.

ఇది ఎంత పెద్ద కుంభకోణం మరియు సిసోడియా & క్రేజీ ఎంత డబ్బు సంపాదించిందో ఇప్పుడు మీకు అర్థమై ఉంటుంది, దీని కారణంగా చీఫ్ సెక్రటరీ సిబిఐ దర్యాప్తు కోసం లెఫ్టినెంట్ గవర్నర్‌ను అడగవలసి వచ్చింది.

రాజకీయాల నుంచి అవినీతిని రూపుమాపుతామంటూ అఖండ మెజారిటీతో అధికారంలోకి వచ్చిన పార్టీ పరిస్థితి ఇది.

కానీ వారి అల్మారా నుండి అస్థిపంజరాలు పడిపోతున్నాయి.

అవినీతికి పాల్పడిన వారిని వదిలిపెట్టకూడదు..

ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల ప్రచారంలో పాల్గొనకూడదు: ముఖేష్ కుమార్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల ప్రచారంలో పాల్గొనకూడదని చీఫ్ ఎలక్టోరల్ అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్నారు. బుధవారం మధ్యాహ్నం ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగు జిల్లాల కలక్టర్లు, ఎస్పీలు , విశాఖ పోలీస్ కమీషనరులతో ఆయన పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలకు సంబంధించి వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి ముఖ్య సూచనలు అందించారు. ఓటరు స్లిపులు ముద్రణ, పంపిణీ, ఎన్నికల నియమావళి అమలు, ఎన్నికల ఫిర్యాదులపై తీసుకున్న చర్యలు, ఎన్నికల సామగ్రి, ప్రిసైడింగ్ అధికారులు మరియు మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ, వెబ్ కాస్టింగ్ తదితరు అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల పోలింగ్ పక్రియను ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా నిర్వహించేందుకు పూర్తి స్థాయి శిక్షణ పొందాలని ఆదేశించారు. కోడ్ ఆఫ్ కండక్ట్ పాటించాలని, ఎన్నికల విధులను అతిక్రమించవద్దని అధికారులకు సూచించారు.

జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున మాట్లాడుతూ జిల్లా ఎన్నికలకు సంబంధించి ముద్రణ పనులు పూర్తయినట్లు తెలిపారు. జిల్లాలో మొదటి దశ శిక్షణా కార్యక్రమం పూర్తయిందని, రెండవ దశ శిక్షణ ఈ నెల 7వ తేదిన నిర్వహిస్తామన్నారు. 6వ తేదిన వెబ్ కాస్టింగ్ సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్సులో డీఆర్వో శ్రీనివాసమూర్తి, అర్బన్ ఎస్పీ సాహెబ్, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

మార్చి 1 నుంచి 31 వరకు జరిగే గాలికుంటు వ్యాధి టీకా కార్యక్రమం విజయవంతం చేయాలి

కాకినాడ, (విశాఖ సమాచారమ్): కేంద్ర ప్రభుత్వ జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం ద్వారా పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణకు టీకాలు వేయడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టరు ఎస్.ఇలక్కియ తెలిపారు. బుధవారం ఉదయం కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్ వద్ద గల జిల్లా పశు సంవర్ధక శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమాన్ని జేసీ ఇలక్కియ..పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డా. ఎస్. సూర్యప్రకాశరావు ఇతర పశువైద్య అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 2 లక్షల 90వేల పశువులకు టీకాలు వేయించాలనే లక్ష్యంతో మార్చి 1 నుంచి 31 వరకు గాలికుంటు వ్యాధి టీకా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని 2019వ సంవత్సరంలో ప్రారంభించడం జరిగింది 2025 నాటికి గాలికుంటు వ్యాధి నియంత్రణ ప్రణాళికతో పని చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ టీకా కార్యక్రమం ప్రతి గ్రామ స్థాయిలో నిర్వహించబడుతుందని నాలుగు నెలలు దాటిన ప్రతి పశువుకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని జేసీ తెలిపారు.

గాలికుంటు వ్యాధిని కాలికుంటు వ్యాధి, గాలిగాళ్లు వ్యాధి, నోటిగాళ్లు వ్యాధి ఇలా వివిధ పేర్లతో పిలుస్తారని, ఇది తీవ్ర అంటువ్యాధి అని పశుసంవర్ధక శాఖ జేడీ ఎస్ సూర్యప్రకాశరావు వివరించారు. ఈ వ్యాధివల్ల పశువులు మరణించకున్నా రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తుందన్నారు. ఒక పశువు నుంచి మరో పశువుకు త్వరగా వ్యాధి సంక్రమిస్తుందని, ఈ వ్యాధి సోకడం వల్ల పాల ఉత్పత్తి బాగా తగ్గి రైతుకు నష్టం కలుగుతుందన్నారు. అదే విధంగా పశువులు, జీవాల పెరుగుదల రేటు క్షీణిస్తుందని ఆయన తెలిపారు. గాలికుంటు వ్యాధిపై పాడి రైతులకు అవగాహన కల్పించేందుకు రూపొందించిన వాల్ పోస్టర్ ను జేసీ ఇలక్కియ..పశువైద్య అధికారులతో కలిసి విడుదల చేశారు. కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ డీడీలు డా. ఆర్. వెంకటరామయ్య, డా. జి. శ్రీనివాసు, ఏడి.హెచ్. డా నిర్మలాకుమారి ఇతర పశువైద్య అధికారులతో ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు చంద్రగిరి చరిత్రకు 45 ఏళ్లు



ఉమ్మడి ఏపీలో కాని.. విభజిత ఏపీలో కాని.. ఆ మాటకొస్తే 30 ఏళ్లుగా జాతీయ రాజకీయాల్లో కాని.. నారా చంద్రబాబు ప్రస్తావన లేకుండా లేదు. అంతలా ఆయన రాజకీయాలతో పెనవేసుకుపోయారు. 72 ఏళ్ల వయసులో ఇప్పటికీ చంద్రబాబు రాజీ లేకుండా రాజకీయాల్లో కొనసాగుతున్నారు. ప్రతిపక్షంలో ఉంటూ రాజీ లేకుండా పోరాటం సాగిస్తున్నారు. ఇన్నేళ్లలో ఆయన చెప్పేది ఒక్కటే హుందా రాజకీయం. చేసేది ఒకటే జపం ప్రగతి మంత్రం. అలాంటి చంద్రబాబు 2024 ఎన్నికలను తన చివరివిగా పేర్కొంటారని భావిస్తున్నారు. అటు చూస్తే ఏపీ అధికార పార్టీ వైసీపీ దూకుడు మీద ఉంది. సీఎం జగన్ ను నిలువరిస్తూ వచ్చే ఎన్నికల్లో టీడీపీని అధికారంలోకి తేవడం చంద్రబాబు ముందున్న సవాల్.

అయితే వయసు రీత్యా మరో ఏడాది అయితే ఆయనకు 73 వస్తాయి. దీనికితోడుగా తర్వాతి తరం నాయకత్వాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. దీంతో చంద్రబాబు కుమారుడు లోకేశ్ ను తెరపైకి తెచ్చి.. నాయకుడిగా ప్రొజెక్ట్ చేస్తున్నారు. 40 ఏళ్ల లోకేశ్ తలపెట్టిన పాదయాత్ర వచ్చే ఏడాది వరకు సాగడం ఖాయం. ఈ నేపథ్యంలో ఆయన నాయకుడిగా ఎదుగుతారు. ఎన్నికల సమయానికి పరిస్థితులను తమవైపు తిప్పుకోవడానికి టీడీపీకి ఇది కలిసివస్తుంది.

అప్పట్లో అక్కడ నుంచి..

చంద్రబాబు రాజకీయ జీవితం 1970 ల్లో మొదలైంది. తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ విద్యార్థి రాజకీయాల్లో తలపండిన చంద్రబాబు... అనంతరం గల్లా రామచంద్రనాయుడు ప్రోత్సాహంతో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. 1978లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున గెలిచారు. అయితే ఇప్పటిలా అది "కుప్పం" నియోజకవర్గం కాదు. "చంద్రగిరి". వికీపీడియా ప్రకారం ఈ నియోజకవర్గం 1978లోనే ఏర్పడినట్లుగా తెలుస్తోంది. అంటే.. తొలి ఎమ్మెల్యే కూడా చంద్రబాబే అన్నమాట. కాంగ్రెస్ తరపున ఆయన 2494 ఓట్లతో జనతా పార్టీ అభ్యర్థి కొంగర పట్టాభిరామ చౌదరిపై గెలుపొందారు. తొలి టర్మ్ ను ఎమ్మెల్యేగా మంత్రిగానూ చంద్రబాబు విజయవంతంగా పూర్తిచేశారు. మలి టర్మ్ లో మాత్రం స్వతంత్ర అభ్యర్థి మేడసాని వెంకట్రామానాయుడు చేతిలో ఏకంగా 17429 ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు.

టీడీపీ హవాలోనూ కాంగ్రెస్ నుంచి ఎన్టీఆర్ తెలుగు దేశం పార్టీని స్థాపించి 1983 ఎన్నికల్లో ఘన విజయం సాధించి రాష్ట్ర చరిత్రను మలుపుతిప్పారు. కాగా చంద్రబాబు మాత్రం 1983 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగానే చంద్రగిరి నుంచి బరిలో దిగారు. వెంకట్రామానాయుడు మీద ఓడిపోయారు. విశేషమేమంటే.. కాంగ్రెస్ పార్టీ ఆదేశిస్తే ఎన్టీఆర్ మీదనే పోటీ చేస్తామంటూ నాడు చంద్రబాబు ప్రకటన చేయడం. ఇక 1983 ఎన్నికల్లో ఓటమి అనంతరం మారిన పరిస్థితుల్లో చంద్రబాబు టీడీపీలోకి రావడం.. 1985 ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించడం అంతా అందరికీ తెలిసిన చరిత్రే.

చంద్రబాబు తమ్ముడు సైతం..

సారా వ్యతిరేక ఉద్యమ నేపథ్యంలో 1994లో ఉమ్మడి రాష్ట్రంలో టీడీపీ హవా పెద్దఎత్తున వీచింది. దీంతో ఆ పార్టీ 200 పైగా సీట్లు సాధించింది. ఈ ఊపులోనే చంద్రబాబు సోదరుడు రామ్మూర్తి నాయుడు 16 వేలపైగా ఓట్ల తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి గల్లా అరుణకుమారిపై గెలుపొందారు. కాగా చంద్రబాబు రాజకీయ గురువు గల్లా రామచంద్రనాయుడు. 1983 ఎన్నికల్లో ఓటమి అనంతరం చంద్రబాబు కుప్పం నియోజకవర్గానికి మారారు. 1989 నుంచి వరుసగా ఏడుసార్లు గెలుపొందారు.

మొత్తమ్మీద ఆయన 8 సార్లు ఎమ్మెల్యే అయినట్లు లెక్క. మరోవైపు 1985లో జయదేవ నాయుడు టీడీపీ తరపున చంద్రగిరి నుంచి గెలుపొందాక.. ఆ పార్టీకి ఈ నియోజకవర్గం పెద్దగా కలిసొచ్చిందేమీ లేదు. 1989 1999 2004 2009లో గల్లా అరుణకుమారి కాంగ్రెస్ అభ్యర్థిగా విజయం సాధించారు. 2014 2019లో మాత్రం చంద్రగిరి నియోజకవర్గం వైసీపీ సొంతమైంది. వైఎస్ కుటుంబానికి వీర విధేయుడైన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఇక్కడనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు 1082 మంది పోలీసు సిబ్బంది

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి 1082 మంది పోలీసు సిబ్బందిని ఎన్నికల విధుల కోసం మోహరించినట్టు పోలీస్ కమిషనర్ శ్రీకాంత్ తెలియజేశారు. బుధవారం ఆయన విశాఖ కలెక్టరేట్ లో మీడియాతో మాట్లాడారు. పోలింగ్ రోజు 840 మందిని వినియోగిస్తున్నామన్న ఆయన పోలింగ్ లోకేషన్లు 43 ప్రాంతాలు, 112 పోలింగ్ స్టేషన్లతో పాటు 15 రూట్ మొబైల్ టీమ్ లను కూడా ఏర్పాటు చేశామన్నారు. ప్రత్యేక దళాలు, జిల్లా స్ట్రైకింగ్ ఫోర్సును కూడా అందుబాటులో ఉంచామన్నారు. ఎన్నికలు పూర్తయిన తరువాత స్ట్రాంగ్ రూమ్ వద్ద సెంట్రల్ పారామిలటరీ బలగాలను ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా కౌంటింగ్ డే రోజు అన్ని కౌంటింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక పోలీసు బలగాను మోహరించనున్నట్లు చెప్పారు. సమస్యాత్మక ప్రాంతాల్లో కూడా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు సిటీ పోలీస్ కమిషనర్ వివరించారు.

ఆస్తి పన్ను చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పాటు అందించండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆస్తి, ఖాళీ స్థలం పన్నులతో పాటు నీటి కొళాయి పన్ను బకాయిలను కూడా సకాలంలో చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పాటు అందించాలని జివిఎంసి కమిషనర్ బి రాజాబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2022-23 ఆర్థిక సంవత్సరమునకు మార్చి-31వ తేదీతో ముగియుచున్నందున మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని ఇంటి పన్ను బకాయిలు, ఖాళీ స్థలం పన్ను బకాయిలు తోపాటు నీటి కొళాయి బకాయిలను సకాలములో చెల్లించి నగరాభివృద్ధికి సహకరించవలసినదిగా కమిషనర్ ప్రజలకు సూచించారు. నేటి నుండి మార్చి 31,2023 వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు అన్ని జానల కార్యాలయ పరిధిలో ఉన్న సౌకర్య కేంద్రాలు, ప్రధాన కార్యాలయంలో ఉన్న సౌకర్య కేంద్రం తెరిచే ఉంటాయని, కావున ఈ అవకాశాన్ని విశాఖ నగర ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆస్తి పన్ను, నీటి చార్జీలు చెల్లించాలని తెలిపారు.

యశస్విని అభినందించిన జిల్లా కలెక్టర్

విజయనగరం: రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రథమ బహుమతి సాధించిన, ధర్మవరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని వి.యశస్విని, పాల్గొన్న ఇతర విద్యార్థులను జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి అభినందించారు. విద్యార్థులను వైజ్ఞానికి ప్రదర్శనలపట్ల మరింత ప్రోత్సహించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ఇలాంటి పరిశోధనలు ఎంతగానో దోహదపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. విజయవాడలోని ఆంధ్రా లయోలా కాలేజిలో జరిగిన రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో, అరటిచెట్ల వ్యర్థాలతో ప్యాకింగ్ కవర్లు, పూలకుండీలు, లగేజి సంచులను తయారు చేసే అంశానికి గాను, యశస్వినికి ప్రథమ బహుమతి దక్కింది. జిల్లా విద్యాశాఖాధికారి బి.లింగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో, జిల్లా సైన్స్ అధికారి ఎం.కృష్ణారావు, గైడ్ టీచర్ వి.రమేష్, విద్యార్థిని యశస్విణి బుధవారం కలెక్టర్‌ను కలిసారు. జిల్లా రెవెన్యూ అధికారి బి.గణపతిరావు కూడా విద్యార్థులను అభినందించారు.

ప్రధాన మంత్రి తో సమావేశమైన ఫాక్స్ కాన్ చైర్మన్

విజయవాడ, (పీఐబీ): హెూన్ హై టెక్నాలజీ గ్రూపు (ఫాక్స్ కాన్) చైర్మన్ యంగ్ లియు తో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ న్యూ ఢిల్లీ లో సమావేశమయ్యారు. భారతదేశం లో సాంకేతిక విజ్ఞానం మరియు నూతన ఆవిష్కరణల కు సంబంధించిన ఇకో-సిస్టమ్ ను వృద్ధి చెందింప చేసేందుకు దోహదపడే వివిధ విషయాల ను గురించి వారు చర్చించారు.

హెూన్ హై టెక్నాలజీ గ్రూపు (ఫాక్స్ కాన్) ట్వీట్ కు ప్రధాన మంత్రి ప్రతిస్పందిస్తూ - యంగ్ లియు తో ఒక చక్కని సమావేశం లో పాలుపంచుకొన్నాను. భారతదేశం లో సాంకేతిక విజ్ఞానం మరియు నూతన ఆవిష్కరణ ల సంబంధి ఇకో-సిస్టమ్ ను వృద్ధి చెందింప చేయడం ధ్యేయం గా గల అనేక విషయాలు మా చర్చల లో చోటు చేసుకొన్నాయి." అని పేర్కొన్నారు.

ఎఎస్ఎల్ ను నిర్వహించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. మల్లికార్జున

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ - 2023 కు సంబంధించి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. మల్లికార్జున, నగర పోలీసు కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్, ఇతర అధికారులతో మంగళవారం ఎఎస్ఎల్ నిర్వహించారు. ఈ సందర్భంగా విమానాశ్రయం నుండి బయలుదేరి ఎన్ఎడి మీదుగా జాటిచెట్లపాలెం, తెలుగుతల్లి బ్రిడ్జ్ మీదుగా గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సు నిర్వహించనున్న ఎయు మైదానానికి చేరుకున్నారు. అక్కడ ఏర్పాట్లను పరిశీలించి ఆయన సిపికో చర్చించి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. అక్కడ నుండి అతిథులు బస చేసే రాడిసన్ బ్లూ హెూటల్ ను పరిశీలించి ఏర్పాట్లపై పోలీసు కమిషనర్ తో చర్చించి పలు సూచనలు చేశారు. అనంతరం ఎంఎంఎం పార్క్ లో అతిథులకు ఏర్పాటు చేయనున్న సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కెయస్ విశ్వనాథన్, అర్బన్ ఎస్పీ సాహెబ్, పోలీసు అధికారులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గంగ విలాస్ క్రూజ్ తన తొలి యాత్ర ను డిబ్రూగఢ్ లో పూర్తి చేసుకోవడం తో సంతోషాన్ని వ్యక్తం చేసిన ప్రధాన మంత్రి

విజయవాడ, (పీఐబీ): గంగ విలాస్ క్రూజ్ తన తొలి యాత్ర ను డిబ్రూగఢ్ లో పూర్తి చేసుకోవడం తో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సంతోషాన్ని వ్యక్తం చేశారు. నౌకాశ్రయాలు, నౌకాయానం మరియు జలమార్గాల శాఖ కేబినెట్ మంత్రి చేసిన ఒక ట్వీట్ కు ప్రధాన మంత్రి ప్రతిస్పందిస్తూ -

"ఒక విశిష్టమైనటువంటి యాత్ర ముగిసింది. దేశ విదేశాల నుండి మరింత మంది యాత్రికులు గంగ విలాస్ క్రూజ్ యొక్క యాత్ర లో పాలుపంచుకొంటారని నేను ఆశిస్తున్నాను" అని పేర్కొన్నారు.

2 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులే టార్గెట్‌గా ఇండస్ట్రీయల్ సమ్మిట్

మంచి ప్రతిపక్షం లేనందుకు రాష్ట్రం చింతిస్తుంది - మంచి పనిని మెచ్చుకోకుండా చెడు వ్యాఖ్యలు చేయడానికి చాలా తహతహలాడుతున్నారు. చివరకు కాదు, చేతల ప్రభుత్వం.. తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వం మాటల ప్రభుత్వం. టీడీపీ తమ హయాంలో అమరావతిని రాజధానిగా పరిగణించింది. వారు మొదటి నుండి దానిని నిర్మించడానికి మొత్తం ప్రజా ధనాన్ని ఖర్చు చేయాలని అనుకున్నారు. విశాఖపట్నాన్ని ముందుగా ఎందుకు పరిగణించలేదు? ఇది ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు అన్యాయం కాదా? ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్గా విశాఖపట్నంను సీఎం సముచితంగా ఎంపిక చేశారు.

దీని ప్రయోజనాలు రాష్ట్రవ్యాప్తంగా కనిపిస్తాయి.

టీడీపీ తమ హయాంలో నకిలీ పెట్టుబడులు తెచ్చింది. అమరావతిలో 3 లక్షల కోట్ల సంపద సృష్టించామని, 11 లక్షల కోట్ల పెట్టుబడులు వెదతామని ఆ పార్టీ పేర్కొంది. మీ హయాంలో 5 సంవత్సరాల్లో ఎన్ని కంపెనీలు హయాంలో ఎన్ని కంపెనీలు ఏర్పాటు అయ్యాయో చెప్పగలరా? కానీ వివరాలు వారికి పెట్టుబడులు తీసుకునిరాలేదు కనుక, వచ్చాయో, మా కూడా తెలీదు ఎందుకంటే

చంద్రబాబు నాయుడు, పవన్ సింగిల్ గా 175 స్థానాల్లో పోటీ చేయండి అంటూ సీఎం చాలెంజ్ చేశారు. మీకు దమ్ముంటే పోటీ చెయ్యగలరా?

పెట్టుబడులు రావడం లేదు కంపెనీలు వెళ్లిపోతున్నాయి అంటున్నారు. మా హయాంలో 38 వేల కోట్ల రూపాయల పెట్టుబడులకు సంబంధించి వివిధ కంపెనీలు ప్రారంభానికి పనులు జరుగుతున్నాయి. మీ హయాంలో ఎంత పెట్టుబడులు వచ్చాయో వాటి పై మీరు చర్చకు సిద్ధమా?

2 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులే టార్గెట్ గా మేము ఈ ఇండస్ట్రీయల్ సమ్మిట్ నిర్వహిస్తున్నాం.

దీనికి దేశ, విదేశాల్లోని ప్రముఖ పారిశ్రామిక వేత్తలు హాజరవనున్నారు. ఈ సమ్మిట్ తో విశాఖ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పబోతున్నాం.

దేశంలోనే ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో నెం.1గా 3సార్లు నిలిచాం..

8. మాకు సంక్షేమం, అభివృద్ధి రెండు ముఖ్యమే మీరు మేమ ఇస్తున్న పథకాలు ఇస్తామంటున్నారు మరి మీ 14 సం.ల హయాంలో ఎందుకు ఇవ్వలేదు?..

లెప్రసీ కాలనీకి త్రాగునీటిని సక్రమంగా అందించాలి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మన్యం జిల్లా సిపిఐ ఎం.ఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. సంఘం డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన ఆ కాలనీలో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన కాలనీ వాసులతో కలిసి మీడియా ముఖంగా మాట్లాడారు. పార్వతీపురం మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి లెప్రసీ కాలనీలో సుమారు 18 ఇళ్లు ఉన్నాయని, గత సంవత్సర కాలంగా వీరికి త్రాగునీరు సక్రమంగా అందడం లేదని, ఫలితంగా నీటి అవసరాలను తీర్చుకునే క్రమంలో వారికి తిప్పలు తప్పడం లేదని మండిపడ్డారు. ముఖ్యంగా వీరిలో కొంతమంది నడవలేని పరిస్థితిలో ఉన్నారని, కావున అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి త్రాగునీరు సమస్యను పరిష్కరించాలని కోరారు.

నైటింగేల్ ఆఫ్ ఇండియా" సరోజినీ నాయుడు వర్ధంతి. (మార్చి 2)



భారత నైటింగేల్ గా పేరొందిన ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధురాలు సరోజిని నాయుడు 1878 ఫిబ్రవరి 13 న హైదరాబాద్ లో జన్మించారు. మెట్రిక్యులేషన్ లో ప్రెసిడెన్సీ కి ప్రథమురాలిగ వచ్చి ఉన్నత విద్యకోసం 1895 లో ఇంగ్లాండ్ వెళ్లారు. అక్కడ ఆరోగ్యం చెడి కొన్నాళ్ళు విదేశాల్లో గడిపి తిరిగి వచ్చారు. 1898లో గోవిందా రాజులు నాయుడు నీ కులాంతర ఆదర్శ వివాహం చేసుకున్నారు. మెట్రిక్ విద్యార్థిగా నే ద లేడీ ఆఫ్ ది లేక్ అనే పెద్ద కవితను రచించారు. ఇంగ్లాండ్ లో ప్రముఖ కవులు, విమర్శకులతో కలిగిన పరిచయం ఈమెను గొప్ప కవియిత్రిగా రూపుదిద్దింది. వీరి కవితా సంపుటాలలో 'ద గోల్డెన్ త్రెషోల్డ్' 'ద బర్డ్ ఆఫ్ టైమ్', 'ద బ్రోకెన్ వింగ్' గొప్ప రచనలు. 1906 లవ్ రాజకీయాల్లోకి వచ్చి 1907 వందేమాతరం ఉద్యమంలో పాల్గొన్నారు. 1925 లో కాన్పూర్ లో జరిగిన కాంగ్రెస్ మహాసభల్లో అధ్యక్ష పదవిని అధిరోహించారు. 1930 లో ఉప్పు సత్యాగ్రహం లో అరెస్టయి జైలు కెళ్ళారు. అలాగే 1942 లో క్విట్ ఇండియా ఉద్యమంలో అరెస్ట్ అయ్యి జైలు శిక్ష అనుభవించారు. గాంధీ గారి అంతరంగిక బృందంలో ఒకరుగా కీలక నిర్ణయాలలో పాలుపంచుకున్నారు. స్వాతంత్ర్యానంతరం ఉత్తరప్రదేశ్ గవర్నర్ గా బాధ్యత వహించారు. తొలి కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా, తొలి మహిళా గవర్నర్ గా చరిత్రకెక్కిన కవయిత్రి సరోజిని నాయుడు 1949 మార్చి 2 న కన్నుమూశారు.

డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్
పైడిమెట్ట, 9490833108.

సమష్టిగా కృషి చేసి సమ్మిట్‌ను విజయవంతం చేయండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మార్చి 3, 4 తేదీల్లో విశాఖపట్టణం వేదికగా నిర్వహించే గ్లోబల్ ఇన్వెస్టిమెంట్ సమ్మిట్‌ను సమష్టి కృషి విజయవంతం చేయాలని, ఎలాంటి సమన్వయలోపం లేకుండా వ్యవహరించాలని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల వల్లవన్ అధికారులను ఆదేశించారు. ప్రపంచం నలుమూలల నుంచి విచ్చేస్తున్న పెట్టుబడిదారులు, అతిథుల మనస్సు గెలిచేలా ప్రతి ఒక్కరూ వ్యవహరించాలని సూచించారు. మర్యాద పూర్వకమైన ప్రవర్తనతో వారిని స్వాగతించాలని, వేదికలను చూపించటంలో వారికి సహకరించాలని చెప్పారు. ఏర్పాట్లలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రణాళిక ప్రకారం వ్యవహరించాలని సూచించారు. కమిటీలకు అప్పగించిన బాధ్యతలను విజయవంతంగా నిర్వర్తించాలని పేర్కొన్నారు. గ్లోబల్ ఇన్వెస్టిమెంట్ సమ్మిట్ నిర్వహణకు సంబంధించి జరిగిన ఏర్పాట్లు, తీసుకున్న చర్యలపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం సమన్వయ కమిటీ సమావేశం జరిగింది.

సమావేశంలో భాగంగా కరికాల వల్లవన్ మాట్లాడుతూ ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే అతిథులు పది కాలాల పాటు గుర్తు పెట్టుకొనేలా ఏర్పాట్లు చేయాలని, వారికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమకు అప్పగించిన బాధ్యతలను ప్రాథమిక కర్తవ్యంగా భావించి పని చేయాలని హితవు పలికారు. సదస్సు నిర్వహణకు సంబంధించిన ప్రణాళికలు బాగానే రూపొందించారని, వాటిని ఆచరణలో కూడా బాగా అమలు చేయాలని సూచించారు. ఈ సదస్సు మన దేశానికి, రాష్ట్రానికి, మన ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ సమన్వయంతో వ్యవహరించాలని చెప్పారు. ఇప్పటి వరకు జరిగిన సమ్మిట్లు ప్రయివేటు పార్టనర్ షిప్‌లో జరిగినవని, ఇప్పుడు జరుగుతున్న ఈ సదస్సు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో జరుగుతోందని గుర్తు చేశారు.

కమిటీలు, నోడల్ అధికారులను నియమించాం

సమావేశంలో భాగంగా ముందుగా జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున సదస్సుకు సంబంధించి ఇప్పటి వరకు తీసుకున్న నిర్ణయాలు, చేసిన ఏర్పాట్ల గురించి వివరించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ నుంచి సదస్సు ముగిసే వరకు చేపట్టాల్సిన ప్రక్రియల గురించి సవివరంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. మెయిన్ సమావేశ మందిరం, ముఖ్యమంత్రికి కేటాయించిన సభా స్థలం, స్టాళ్లు ఇతర వసతుల గురించి సమావేశంలో ప్రస్తావించారు. వీఐపీలు బస చేసేందుకు హోటల్సులో ఏర్పాట్లు చేశామని, సభా ప్రాంగణంలో వారి వాహనాలు నిలిపేందుకు, ఇతర దేశాల నుంచి వచ్చే వారికి కోసం ప్రత్యేక పార్కింగ్ సదుపాయం కల్పించామని చెప్పారు. టైప్సు నెట్ వర్కు, ఇతర ఈవెంట్ మేనేజ్ మెంట్లు వారి చేయాల్సిన పనుల గురించి, నోడల్ ఆఫీసర్లు వారికి అప్పగించిన బాధ్యతల గురించి వివరాలు వెల్లడించారు. సుమారు నాలుగు వేల మందికి భోజనాలు, టిఫిన్లు ఏర్పాటు చేస్తున్నామని, అతిథులను హోటళ్ల నుంచి వేదిక వద్దకు తీసుకొచ్చే విధంగా ప్రత్యేక బృందాలను నియమించామన్నారు. ప్రతి హోటల్ వద్దా, ప్రధాన వేదిక వద్దా వైద్య బృందాలను అందుబాటులో ఉంచుతున్నామని పేర్కొన్నారు. ఎయిర్ అంబులెన్స్‌లతో పాటు, సాధారణ అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచుతున్నామని వివరించారు. అతిథులకు స్థానిక టూరిజం గురించి వివరించేలా ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేశామని, వారికి ప్రత్యేక బ్రోచరు అందజేయనున్నామని చెప్పారు. ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా సదస్సును విజయవంతం చేయడానికి అన్ని విధాలా తగిన చర్యలు తీసుకున్నామని కలెక్టర్ మల్లికార్జున వివరించారు. సమావేశంలో పరిక్రమల శాఖ డైరెక్టర్ సృజన, పోలీస్ కమిషనర్ శ్రీకాంత్, జేసీ విశ్వనాథన్, వివిధ ఈవెంట్ మేనేజ్‌మెంట్లు ప్రతినిధులు, వివిధ విభాగాల ప్రాంతీయ, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కవి శేఖర డాక్టర్ ఉమర్ ఆలీషా 138వ జయంతి

కాకినాడ, (విశాఖ సమాచారమ్): స్వాతంత్ర్య సమర యోధునిగా, మహా కవిగా, సంఘ సంస్కర్త గా, వేదాంత వేత్త గా, సామాజిక ఉద్యమ కారునిగా, మౌల్వీ డా. ఉమర్ ఆలీషా గారు కీర్తి ప్రతిష్టలు సంపాదించారని సబాదక్షులు అహ్మద్ ఆలీషా అన్నారు. మంగళ వారం ఉదయం కాకినాడ బోట్ క్లబ్ వద్ద గల కవి శేఖర డా. ఉమర్ ఆలీషా మహా కవి విగ్రహం వద్ద, వారి 138 వ జయంతి ఉత్సవం కార్యక్రమానికి, ప్రస్తుత పీఠాధిపతి డా. ఉమర్ ఆలీషా స్వామి వారి సోదరుడు అహ్మద్ ఆలీషా అధ్యక్షత వహించగా, మరొక సోదరుడు హుస్సేన్ షా, అహ్మద్ ఫజల్, పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు, పీఠం సెంట్రల్ కమిటీ సభ్యుడు AVV సత్యనారాయణ, వేదిక నలంకరించి ప్రసంగించారు. అహ్మద్ ఆలీషా గారు మాట్లాడుతూ, 100 సంవత్సరాల క్రితం అజ్ఞానం, మూఢ నమ్మకాలు, మతమౌఢ్యం, పేదరికం, బానిసత్వం, అవిద్య లాంటి భయంకరమైన సాంఘిక రుగ్మతలతో, కొట్టుమిట్టాడుతున్న సమాజాన్ని సంస్కరించిన బహుముఖ ప్రజ్ఞాశాలి డా. ఉమర్ ఆలీషా అని అన్నారు. ఉమర్ ఆలీషా పబ్లిక్ స్కూల్ correspondent హుస్సేన్ షా మాట్లాడుతూ బాల్య వివాహాలు, సతీ సహగమనం, కన్యా సుల్కం, వరకట్నం దురాచారాలను నిర్మూలించడానికి ఎన్నో నవలలు, నాటకాలు రచించారని అన్నారు. Avv సత్యనారాయణ మాట్లాడుతూ స్త్రీ విద్య లేని దేశానికి క్షేమం రానే రాదని స్త్రీ జన సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిన మహానుభావుడు డా. ఉమర్ ఆలీషా అని అన్నారు. సభా నిర్వాహకుడు శ్రీ పేరూరి సూరిబాబు మాట్లాడుతూ 100 సంవత్సరాల క్రితం నాటి అంటరానితనం, అస్పృశ్యత, సామాజిక వెలివేతల మీద ఎన్నో గ్రంథాలు రచించారని, పద్మావతి అనే నవల ను ఆంధ్ర విశ్వ విద్యాలయం వారు తెలుగు నాన్ డిటేలుగా 45 సంవత్సరాల క్రితమే డిగ్రీ కళాశాలలో పాఠ్య పుస్తకాలుగా ప్రకటించారని అన్నారు. కుమారి అమృత వల్లి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధిగా కేంద్ర శాసన సభ్యులు గా శాసన సభలో ప్రజల సంక్షేమం కోరుతూ, అవసరాన్ని బట్టి, ప్రభుత్వాన్ని వారి వాదనా పటిమ తో విమర్శిస్తూ, ఆచరణాత్మక సూచనలతో, అనర్థళంగా ప్రసంగాలు చేసిన మహా మహుడు డా. ఉమర్ ఆలీషా అని అన్నారు. 138 వ జయంతి ని పురస్కరించుకుని అహ్మద్ ఆలీషా గారు కేక్ కట్ చేసి, భక్తులకు పంచారు. విశిష్ట సేవలు చేసిన వాలంటీర్లకు అహ్మద్ ఆలీషా గారు, హుస్సేన్ షా గారు పక్షులకు ఆహారంగా వినియోగించమని ధాన్యపు కుచ్చులను అంద చేశారు. హారతి తో సభ ముగిసింది. ఈ సభకు పిఠాపురం రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు , పురుహూతికా లలిత కళా పరిషత్ నిర్వాహకులు శ్రీ ప్రసాద్ గారు మాట్లాడుతూ జాతి, కుల, వర్గ, మతాలకు, స్త్రీ, పురుష, దనిక, పేద, వయో భేదాలకు అతీతంగా ఆదర్శ గురువుగా అంతేవాసుల ఆరాధ్య దైవంగా డా. ఉమర్ ఆలీషా గారు గౌరవ మర్యాదలు, బిరుదులు, సత్కారాలు పొందారని శ్లాఘించారు. అహ్మద్ ఆలీషా గారు శ్రీ ప్రసాద్ గార్ని శాలువాతో సత్కరించి, మేమొంటో ను బహూకరించారు. హారతి తో సభ ముగిసింది.

వరుస హత్య లే హత్యలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తాజాగా ఒకే రోజు రెండు హత్యలు... యలమంచిలి పరిధిలో 4 హత్యలు అన్ని సంచలన హత్యలు.. తాజాగా మునగపాక మండలం గనపర్తి చుచు కొండ గ్రామంలో దారుణం హత్య.... బావ బావమరిది ల మధ్య తగాదాలు గా సమాచారం. మేనమామే కాలయముడిగా మారిన వైనం... తల, మొండెం వేరు చేసి హత్య చేసిన నిందితుడు... మొండెం,తల వేరు చేసి గోనె సంచిలో దాచిన ఘటన. మరో వి.ఎల్ పురం ఘటనలో యువకుడి కాళ్లు, చేతులు కట్టి నూతిలో పడేసి హత్య.... అనకాపల్లి జిల్లాలో భయాందోళనలో స్థానిక ప్రజలు.... రాష్ట్ర డీజీపీ దృష్టి సారించాలని వినతి... మృతహేహాన్ని అనకాపల్లి గవర్నమెంట్ హాస్పిటల్ పోస్టుమార్టం తరలించారు కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు పూర్తి వివరాలు తెలిసెంది.

కాల్జిక్, రైతాంగ వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5వ తేదిన జరుగు చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర పిడిఎఫ్ కౌన్సిల్ రమాప్రభకి సి ఐ టి యు మద్దతు తెలియజేస్తుందని కావున మొదట ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఏవి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు మార్చి1న బుధవారం పార్వతీపురం సుందరయ్య భవనంలో ఆయన మాట్లాడుతూ బిజెపి అధికారం చేపట్టినప్పటినుండి కార్పొరేట్ అధిపతులకు దాసోహమై సామాన్యులను, రైతాంగాన్ని ,కార్మికులను తీవ్ర ఇబ్బందులు గురిచేస్తుందని విమర్శించారు... కార్మికులు ఉద్యోగులకు ఉన్న పెన్షన్ సౌకర్యాన్ని రద్దు చేస్తున్నదని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించి దేశ ఆర్థిక వ్యవస్థనే నాశనం చేస్తుందని విమర్శించారు. కోట్లాదిమంది రైతుల పండించే పంటలకు గిట్టుబాటు ధరలు లేకుండా చేసి రైతులను తీవ్ర ఇబ్బందు లకు గురి చేస్తున్నదని అన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని ప్రవేశపెట్టి కార్మికులు ఉద్యోగుల ఉద్యోగ భద్రతను లేకుండా చేస్తున్నదని అన్నారు.. నిత్యవసర వస్తువులు ధరలు పెంచి సామాన్యుల జీవనాన్ని తీవ్రంగా నష్టం పరుస్తున్నదని విమర్శించారు. బిజెపి అవలంబిస్తున్న ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించి ఏప్రిల్ 5 న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ పత్రికా ప్రతినిధుల సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నై మన్మధరావు, జిల్లా కార్యదర్శి బివీ రమణ, కోశాధికారి గొర్లి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

శాస్త్ర, సాంకేతిక రంగాలలో నైపుణ్యాలు పెంపొందించు కోవాలి

శ్రీకాకుళం: విద్యార్థులు నూతన పరిశోధనలపై దృష్టిసారించి శాస్త్ర, సాంకేతిక రంగాలలో నైపుణ్యాలు పెంపొందించు కోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అన్నారు. మంగళవారం స్థానిక హోట్కో కాలనీ మునిసిపల్ హైస్కూల్ లో నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సైన్స్ డే సందర్భంగా విద్యార్థులతో మమేక మయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటువంటి వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థులలో సైన్స్, సాంకేతిక రంగాల పట్ల ఆసక్తిని, జిజ్ఞాసను మరింత పెంచుతాయని తెలిపారు. సైన్స్ పై ఆసక్తి పెంచేలా బోధనులు ఉండాలన్నారు. తక్కువ ఖర్చుతో వస్తువుల ఉత్పత్తి చేయుటలో పరిశోధనలు చేయాలని విద్యార్థులకు సూచించారు. ఇటువంటి ప్రదర్శనలలో పాల్గొని ప్రాజెక్టును వివరించుట ద్వారా విద్యార్థులలో కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చెందుతాయన్నారు. నేటి రోజులలో ఉద్యోగ రంగంలో రాణించుటకు చదువుతో పాటు వివిధ రంగాలలో నైపుణ్యాలు కూడా విద్యార్థులు కలిగి ఉండాలన్నారు. నేడు విద్యారంగంలో అనేక మార్పులు వచ్చాయని, సాంకేతికత కూడా అందుబాటులోనికి వచ్చిందని వివరించారు. కరోజే లో విజయం సాధించిన పతకం అందుకున్న విద్యార్థికి అభినందించారు. జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం వైజ్ఞానిక ప్రదర్శనను సందర్శించి విద్యార్థులు రూపొందించిన పలు ప్రాజెక్టులు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ప్రచారాలు నిషేదం



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పాఠశాలల ప్రాంగణాల్లో ఎన్నికల ప్రచారాలు నిషేదమని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఎం.కె.మీనా అన్నారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి బుధవారం జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో ఎన్నికల ప్రచారం, ప్రచార సమావేశాలు నిర్వహించరాదని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల ప్రచారాల్లో పాల్గొనరాదని, కరపత్రాలు, పోస్టర్లు పంపిణీ వంటి చర్యలు చేపట్టినా ప్రచారంలో పాల్గొన్నట్లు భావించడం జరుగుతుందని ఆయన వివరించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్, వీడియోగ్రఫి ఉండాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో 24 పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ జరుగుతుందని అన్నారు. సూక్ష్మ పరిశీలకులు, సాధారణ పరిశీలకులకు ఫిబ్రవరి 27వ తేదీన, పోలింగ్ సిబ్బందికి ఫిబ్రవరి 28న శిక్షణా కార్యక్రమాలు నిర్వహించామని చెప్పారు. జిల్లాలో 18,520 మంది పట్టభద్ర ఓటర్లు ఉన్నారని తెలిపారు. జిల్లాలో 8 పోలింగ్ కేంద్రాలు సున్నితమైన కేంద్రాలుగా పరిగణిస్తున్నామన్నారు. అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులు 4 ఏర్పాటు చేశామని అన్నారు. ఎన్నికలకు బందోబస్తు ఏర్పాటు చేశామని, రూట్, మొబైల్ ఫోర్స్, స్ట్రైకింగ్ ఫోర్స్ లను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. ఎన్నికల లెక్కింపు ప్రక్రియకు జిల్లా నుండి 110 మందిని పంపిస్తున్నామని తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.

పోలింగ్ స్లిప్స్ పంపిణీ

జిల్లాలో బూత్ స్థాయి అధికారులు ద్వారా ఓటరు స్లిప్ లను పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు. స్లిప్ లో పోలింగ్ కేంద్రం, పోలింగ్ తేదీ, సమయం నమోదు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. ఓటరు స్లిప్ లను సమాచార నిమిత్తం అందిస్తున్నామని, ఓటర్లు తమ ఓటరు గుర్తింపు కార్డు లేదా ఎన్నికల సంఘం అనుమతించిన గుర్తింపు కార్డుతో పోలింగ్ కేంద్రంకు వెళ్లి ఓటు వేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రాపుపాల్గొన్నారు.

*మెడికల్ స్టోర్లలో అందు బాటులో లేని
ఔషధాల రకాలు మీకు తెలుసా.....!*

యోగ ఔషధం.
ప్రాణాయామం ఔషధం
ధ్యానం ఔషధం
ఉదయం/సాయంత్రం నడక ఔషధం.
ఉపవాసం ఔషధం.
కుటుంబం తో కలిసి భోజనం చేయడం ఔషధం.
నవ్వు మరియు హాస్యం కూడా ఔషధం.
గాఢ నిద్ర ఔషధం.
అందరితో మెలగడం ఔషధం.
సంతోషంగా ఉండాలని నిర్ణయించుకోవడం ఔషధం
మనస్సులో సానుకూలత ఔషధం.
ధ్యానం మంచి ఆధ్యాత్మిక వ్యాయామం; మరియు ఔషధం
అందరికీ మంచి జరగాలని కోరుకోవడం ఔషధం.
ఇతరుల కొరకు ప్రార్థించడం ఔషధం.
కొన్నిసార్లు, *నిశ్శబ్దం* ఔషధం.
ప్రేమ ఔషధం.
మనశ్శాంతి ఔషధం.
_ఈ ఔషధాలన్నీ ....
పూర్తిగా ఉచితం...._

ప్రతి "మంచి" స్నేహితుడు ఒక ఖచ్చితమైన
మెడికల్ స్టోర్.

ఆరోగ్యంగా మరియు సంతోషంగా ఉందాం

స్వజన శబ్దాలు

శ, ష, స అనే అక్షరాలు
ఎలా పలకాలో తెలియని కొందరు దీనిని గమనిస్తారని ఆశ.
యద్యపి బహునాధీషే
తథాపి పత పుత్ర! వ్యాకరణమ్ ।
స్వజనః శ్వజనో మా భూత్
సకలం శకలం సకృత్ శకృత్ ॥

భావం: నాయనా! నీవు ఎక్కువ చదవకపోయినా పర్వాలేదు, వ్యాకరణం మాత్రం నేర్చుకో. ఎందుకంటే స్వజన అనగా (మన వాళ్ళు) అన్న శబ్దాన్ని శ్వజన అంటే (కుక్కలు) అనకుండా, సకలం అనగా (సర్వం) అన్న శబ్దాన్ని శకలం అంటే (ముక్కలు) అని పలకకుండా, సకృత్ అనగా (ఒకసారి) అన్న శబ్దాన్ని శకృత్ అంటే (మలము) అని పలకకుండా ఉండడానికే కాక తదితర పదాలను కూడా సక్రమముగా పలకడానికి ఉపయోగపడుతుంది అని ఒక తండ్రి తన కుమారునికి చెబుతున్నాడు.

నాగరిక ప్రపంచం కళ్ళని -కల్లు అనీ శిరీష-షిరీష అనీ, వేళ-చేల అనీ, కళ-శల అనీ, పళ్ళు-పల్లు అనీ, కాళ్ళు-కాల్లు అనీ, ఇలాగే ఇంకా ఎన్నెన్నో.....అపస్వర శబ్దాలు...వినలేని అపస్వరాలు..ముఖ్యంగా టీవీల పల్ల..

విదేశాలలో ఉన్న తెలుగు వారు, చక్కటి భాషా ప్రావీణ్యతతో రాణిస్తున్నారు..

కొంతమంది తెలుగువారే.. సగం తెలుగు -సగం ఆంగ్లము మాట్లాడడంలో మాతృభాషకు ఇచ్చే విలువలు వారికే తెలియాలి.

అలాగే వ్యాకరణం తెలియనివారు ఏ అక్షరం ఎలా ఉచ్చరించాలో తెలుసు కోలేరు. ఉచ్చారణ సరిగా లేకపోతే వారు తలంచిన అర్థం రాకపోగా విరుద్ధార్థం వస్తుంది - అని భావం.

అందుకనే, వ్యాకరణ సిద్ధి ఉండేనే,వాక్ శుద్ధి వస్తుంది. మన నాలుక శుభ్ర పడుతుంది. ఆ వాగ్దేవి కరుణా ప్రవాహం అపారంగా లభ్యమవుతుంది.

అందుకేనేమో పవన సుతుడు శ్రీ హనుమ, శ్రీ సూర్య నారాయణుని సన్నిధిలో సకల విద్యలు నేర్చుకొని, నవ వ్యాకరణ విద్యను అభ్యాసానికి వివాహముచేసుకొని (వివాహితుడే అర్హుడు కనుక), నవ వ్యాకరణ పండితుడై, భవిష్యత్ బ్రహ్మ గా ప్రకటించ బడ్డాడు.

తెలుగు వారికి పురాణ గ్రంధమైన పెద్ద బాల శిక్ష దొరకటం మహా పుణ్య ఫలం.

ఆ మహాగ్రంధం చదివి పెద్దలు, పిల్లలూ మహా జ్ఞానులవుతారు.. అందులో వ్యాకరణ సంపద అపారంగా లభిస్తుంది.. తప్పక చదవండి. భావితరాలకు మన జ్ఞాన సంపదను తరలించండి..

దేశ భాషలందు తెలుగు లెస్స అని నిరూపించండి మన తెలుగు భాషను పూజిద్దాం.

న్యాయ అవగాహన సదస్సు

శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్): అధ్యక్షులు జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ మరియు శ్రీకాకుళం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా వారి ఆదేశముల మేరకు కార్యదర్శి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మరియు సీనియర్ సివిల్ జడ్జ్ అర్ నవ్యాసినాయుడు నేడు జిల్లా న్యాయ సేవ అధికారుల సంస్థ కార్యాలయము న్యాయ సేవాసదనలో అంబేద్కర్ యూనివర్సిటీకి చెందిన లా కాలేజ్ విద్యార్థులతో పోక్స్ చట్టం పైన మరియు విక్టిమ్ కాంపెన్సేషన్ స్కీం మీద మరియు అసెస్సు ట్రీ అసెస్సు రిమాండ్ స్టేజ్ ముద్దాయిల హక్కులు పైన న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ గా అన్నెపు భువనేశ్వర్ రావు పోక్స్ చట్టం గురించి న్యాయ విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూనివర్సిటీ లా కాలేజ్ ప్రొఫెసర్ సుజాత లా కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

టీడీపీ అధికారంలోకి వస్తే పీజీ దాకా బస్ పాస్ ఫ్రీ

తిరుపతి: టీడీపీ అధికారంలోకి రాగానే జనవరి 1, 2025న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని.. అలాగే ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా ఇరంగారిపల్లిలో చంద్రగిరి యువతతో నారా లోకేష్ ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. "ఇప్పుడు టెన్త్ క్లాస్ వరకు బస్సు పాస్ ఇస్తున్నారు.. తెలుగుదేశం అధికారంలోకి వస్తే పీజీ వరకు ఉచిత బస్సు పాస్ అందజేస్తాం. ఇక వసతి విద్య దీవెనను రద్దు చేసి నేరుగా కాలేజులకే ఫీజులు చెల్లిస్తాం. స్టేట్ బోర్డ్ సిలబస్ కేజి నుంచి పీజి వరకు పూర్తిగా మార్పు చేసి విద్యా బోధనలో సమూల మార్పులు తీసుకొస్తాం. 31 రోజుల పాదయాత్రలో నాలో చాలా మార్పు వచ్చింది. పాలసీలు నాలుగు గోడల మధ్య తీసుకునేది కాదు. పాలసీల వల్ల ప్రజలకి చెడు జరగకుండా ఉండాలంటే ప్రజల మధ్య తీసుకోవాలి. కేజి నుంచి పీజి వరకు మహిళను గౌరవించడం అనేది విద్యా బోధనలో భాగం కావాలి. అలాగే న్యాయవ్యవస్థలో కూడా సంస్కరణలు రావాలి. న్యాయవ్యవస్థకి సరైన వసతులు బడ్జెట్ కేటాయింపుల్లో పెరిగితే త్వరగా న్యాయం జరుగుతుంది. న్యాయం త్వరగా జరగకూడదు అనే దురాలోచనతోనే జగన్ కోర్టు కాంప్లెక్స్‌లో నిర్మాణాన్ని ఆపేశారు. జైలు జగన్ పోయి.. బ్రాండ్ బాబు రావాలంటే యువత ఓటు నమోదుపై దృష్టి పెట్టాలి." అని నారా లోకేష్ పిలుపు నిచ్చారు.

గాజువాకలో రామాలయానికి శంకుస్థాపన

గాజువాక, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 74 వ వార్డు పరిధి పాత సిద్ధేశ్వరం గ్రామంలో రామాలయ పునర్నిర్మాణానికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శంకుస్థాపన పూజా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, జీవీఎంసీ 74వ వార్డు కార్పొరేటర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశీరెడ్డి, విశిష్ట అతిథులుగా మాజీ ఎమ్మెల్యేలు తిప్పల గురుమూర్తి రెడ్డి, చింతలపూడి వెంకటరమయ్య, పల్లా శ్రీను, ఇంటెక్ ట్రేడ్ యూనియన్ నాయకులు మంత్రి రాజశేఖర్ తదితరులు పాల్గొని పునరనిర్మాణ పూజా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ సుమారు నాలుగు దశాబ్దాల క్రితం నిర్మాణమైన ఈ రామాలయ ఆలయం శిదిలా వ్యవస్థకు చేరుకోవడంతో గ్రామ, ఆలయ కమిటీ సభ్యులు ముందుకు వచ్చి ఆలయ పునరనిర్మాణంకు శ్రీకారం చుట్టడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ ఆలయ పునరనిర్మాణం కొరకు తన సహాయ సహకారాలు పూర్తిగా అందజేస్తానని హామీ ఇచ్చారు. వంశీరెడ్డి మాట్లాడుతూ తన వార్డులో ప్రతి ప్రాంతాన్ని స్థానిక నాయకులు, యువత కృషితో అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం జరుగుతోందని అన్నారు. తన వార్డు పరిధి సిద్ధేశ్వరం గ్రామంలో ఉన్న రామాలయ ఆలయ పునరనిర్మాణంలో గ్రామ కమిటీతో పాటు యువత ఇలా ముందుకు రావడం ఆనందించతగ్గ విషయమన్నారు. ఈ నిర్మాణానికి తన వంతు సహాయాసహకారాలు అందిస్తామన్నారు. అనంతరం ఆలయ నిర్మాణానికి 1,11,116 రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీ ప్రతినిధులకు ఎమ్మెల్యే నాగిరెడ్డి 74వ వార్డు కార్పొరేటర్ వంశీరెడ్డి నమక్కంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ 65 వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహాపాత్రుడు, 64 వ వార్డు కార్పొరేటర్ దల్లి గోవింద్ రెడ్డి, తిప్పల నితిన్ రెడ్డి, పులి రమణారెడ్డి, రాష్ట్ర యాతకార్పొరేషన్ డైరెక్టర్ అందిబోయిన లక్ష్మి, ఏబీటీయూసీ యూనియన్ నాయకులు డి ఆదినారాయణ, సీటు నాయకులు ఎస్ రామారావు, గోండేశి మహేశ్వరరెడ్డి, గోండేశి అప్పలరెడ్డి, జీవీ రమణ, గోండేశి సత్యారావు, ప్రభాకర్ రెడ్డి, మార్నపూడి పరదేశి, సాధురావు, గంట్యాడ గురుమూర్తి, పల్లా రమణ, హెచ్ ఎం ఎస్ నాయకులు గణపతి, అండిబోయిన అప్పారావు, మంత్రి మంజుల, గోరుసు రామలక్ష్మి, ఆలయ, గ్రామ కమిటీ సభ్యులు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవ- 122వ రోజు అన్న క్యాంటీన్

గాజువాక, (విశాఖ సమాచారమ్): స్వర్గీయ నందమూరి తారకరామారావు శత జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుల గారి పిలుపు మేరకు పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నందు నేడు 122వ రోజు బాపట్లకి చెందిన తాత బసవ శంకర-సుజాత పెళ్లిరోజు సందర్భంగా వారి సహకారంతో దాదాపు 350 మంది పేదలకు అన్న వితరణ చేయడం జరిగింది. పేదల ఆకలి తీర్చే ఇంత మంచి కార్యక్రమంలో భాగస్వాములు అయ్యి తమ సహకారాన్ని అందించిన దాతలకు నరేంద్ర వర్మ ధన్యవాదాలు తెలియజేశారు.

లక్ష్యాల సాధనకు కృషి చేయాలి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): గృహ నిర్మాణ లక్ష్యాల సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. మండల అధికారులతో బుధ జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గృహ నిర్మాణ పనులు వేగవంతం కావాలని ఆయన అన్నారు. ఒక దశ నుండి మరో దశకు ప్రగతి త్వరితగతిన ఉండాలని ఆయన ఆదేశించారు. నిర్మాణాలకు ప్రత్యామ్నాయ ప్రణాళికలు ఉండాలని ఆయన స్పష్టం చేశారు. విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఇంజినీరింగ్ సహాయకులతో పక్కాగా సమీక్షించాలని ఆయన చెప్పారు. సామగ్రి అందుబాటులో ఉండాలని ఆయన అన్నారు. గృహ నిర్మాణాలలో సంతృప్తి లభిస్తుందని ఆయన హెచ్చరించారు. బిల్లులు ఎప్పటికప్పుడు చెల్లింపులు జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు గృహ రుణాలు ఇవ్వడం జరుగుతోందని, లక్ష్యాలు పూర్తి కావాలని ఆయన ఆదేశించారు. సొంత స్థలాల్లో నిర్మాణాలపై దృష్టి సారించాలని అన్నారు. సొంత స్థలాల్లో అనర్హత లేని వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ నమోదు చేయరాదని ఆయన స్పష్టం చేశారు. సొంత స్థలాల్లో రిజిస్ట్రేషన్ లకు డిమాండ్ సర్వే చేయాలని సూచించారు. ఉపాధి హామీ పథకంలో రోజుకు కనీసం లక్ష మంది చేతనదారులు పనులు చేయాలన్నారు. మేట్, క్షేత్ర సహాయకులు చేతనదారులను సమాయత్తం చేయాలని ఆయన ఆదేశించారు. పాచిపెంట, గరుగుబిల్లి, పార్వతీపురం మండలాలు లక్ష్యాల సాధనలో మెరుగు పడాలని ఆయన సూచించారు. ప్రధాన మంత్రి జన ఔషధి కార్యక్రమంలో నమోదుకు రానున్న మూడు రోజులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సిబ్బంది సహకారాన్ని పొందాలని ఆయన స్పష్టం చేశారు. జన ఔషధి కార్యక్రమంలో నమోదుకాని వారికి ఆరోగ్య శ్రీ లో వైద్య సేవలు పొందుటకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని ఆయన వివరించారు. రీ సర్వేలో భాగంగా సర్వే నంబర్ విధిగా జరగాలని ఆయన ఆదేశించారు. సంయుక్త కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ రీ సర్వే వేగవంతం చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పంచాయతి రాజ్ ఇంజినీరింగ్ అధికారి డా.ఎం.వి.ఆర్. కృష్ణా జి, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.రఘురాం, జిల్లా విద్యాశాఖ అధికారి డా.ఎస్.డి.వి.రమణ, జిల్లా గ్రామ పంచాయితీ అధికారి బలివాడ సత్యనారాయణ, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారి జె. శాంతీశ్వర రావు, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కె. విజయ గౌరి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామచంద్ర రావు, ఐటిడిఎ ఏపిఓ సురేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

విజయనగరం: ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి స్థానం కోసం ఈ నెల 13న జరగనున్నఎన్నికల ప్రక్రియలో భాగంగా, పట్టణంలోని పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి బుధవారం సందర్శించారు. జిల్లా ఎస్పి దీపికా పాటిల్‌తో కలిసి, ఆమె ఏర్పాట్లను తనిఖీ చేశారు. జోనల్, పోలింగ్ అధికారులకు పలు ఆదేశాలను జారీ చేశారు. విజయనగరం కంటోన్మెంటులోని మున్సిపల్ ఉన్నత పాఠశాల, మహారాజా కళాశాల, కస్పా మున్సిపల్ ఉన్నత పాఠశాల, మహారాజా సంస్కృత ఉన్నత పాఠశాలలను సందర్శించి, పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీరు తదితర కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలని ఆదేశించారు. క్యూలైన్ల ప్రక్కనే కుండలతో నీటిని ఉంచాలన్నారు. కేంద్రాల్లో లైట్లు, ఫ్యాన్లు అన్నీ పనిచేసేలా చూడాలన్నారు. ఎండ తీవ్రంగా ఉండటం వల్ల, నీడకొసం షామియానాలు వేయాలన్నారు. ఓటర్లకు అవగాహన కల్పించేందుకు క్యూ లైన్ల ప్రక్కన నమూనా బ్యాలెట్ పత్రాలను అంటించాలని సూచించారు. ప్రతీ పోలింగ్ బూత్‌కు వేర్వేరు క్యూలైన్లను ఉండాలని, అందుకు తగినట్లుగా బ్యారికేడ్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఓటర్లు ఇబ్బంది పడకుండా, ఓటింగ్ ప్రక్రియ వేగంగా జరిగేందుకు అవసమైన అన్నిరకాల చర్యలనూ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలవద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పి దీపికా పాటిల్ చెప్పారు.

ఓటర్ స్లిప్పుల పంపిణీ త్వరగా పూర్తి చేయాలి

గ్రాడ్యుయేట్ ఓటర్లకు ఓటర్ స్లిప్పుల పంపిణీ త్వరగా పూర్తి చేయాలని, బిఎల్ఓలను కలెక్టర్ ఆదేశించారు. ప్రతీ పోలింగ్ కేంద్రంలో, ఓటర్ స్లిప్పుల పంపిణీపై బిఎల్ఓలను ఆరా తీశారు. తక్కువ స్లిప్పులను పంపిణీ చేసినవారిపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. పంపిణీ శతశాతం జరగాలని, స్వయంగా వెళ్లి స్లిప్పులను ఓటర్లకు అందజేయాలని సూచించారు. ఓటర్ స్లిప్పుల పంపిణీలో, ఎన్నికల ప్రక్రియలో వలంటీర్లను ఎట్టిపరిస్థితిలోనూ వినియోగించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఈ పర్యటనలో జోనల్ ఎన్నికల అధికారులు పిఎన్ఎ లక్ష్మినారాయణ, పి.రాంగోపాల్, విజయనగరం డిఎస్పి శ్రీనివాసరావు, తాశిల్దార్ బంగారాజు, ఇతర రెవెన్యూ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అలజంగి జోగారావు చేతుల మీదుగా వైసీపి సీనియర్ నాయకులు నూతన రైస్ మిల్లు ఘనంగా ప్రారంభం

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మండలం, వెంకంపేట గ్రామానికి చెందిన వైసీపి సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ తీళ్ళ సుభద్రమ్మ శివన్నాయుడు కుటుంభం అలమండ దగ్గర్లో గల హతివాడ గ్రామంలో ఇటీవల కాలంలో నూతనంగా నిర్మించిన రైస్ మిల్లు నేడు ప్రారంభోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పార్వతీపురం నియోజకవర్గం ఎమ్మెల్యే అలజంగి జోగారావు పాల్గొని రిబ్బను కత్తిరించి ఘనంగా నూతన రైస్ మిల్లు ప్రారంభం చేసి తన చేతులు మీదుగా స్విచ్ ఆన్ చేసి మిల్లింగ్ ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తే బాగా వ్యాపార అభివృద్ధి చెందాలని లాభాల బాటలో నడవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తమ ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన ఎమ్మెల్యే కి సివన్నాయుడు కుటుంభం శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానం చేసి కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మండల ప్రజా ప్రతినిధులు, వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పీవీఎన్ మాధవ్‌ని గెలిపించండి : కేఎస్ఆర్

గాజువాక, (విశాఖ సమాచారమ్): గాజువాక నియోజకవర్గ కోఆర్డినేటర్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో పలు బ్యాంకు కాలేజిలలో ఉద్యోగం చేస్తున్న పట్టభద్రులు ఎంఎల్సీ ఓటర్లను కలసి బిజేపి ఎం.ఎల్.సి అభ్యర్థి పీవీఎన్ మాధవ్ కి ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేసారు. మొదటి ప్రాధాన్యత ఓటు మాధవ్ పాటాకి ఎదురుగా ఓకటో నెంబరు వేయాలని ఓటర్లకు చెప్పారు . ముఖ్య అతిదిగా జిల్లా ఇంచార్జ్ కోదూరు.లక్ష్మినారాయణ , రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు నిర్మలాకిశోర్ పాల్గొన్నారు. మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, యల్లాజిరావు, వెంకట్రావు, రోహిణి, విజయలక్ష్మి, శ్రీదేవి, తుమ్మల. పద్మజ, భువనేశ్వరి, శిరీష, భారతి, విజయవాణి, గోపిశెట్టి.భువనేశ్వరి,లక్ష్మిప్రసన్న తదితరులు పాల్గొన్నారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఆయా ప్రాంత నాయకుల ఆధ్వర్యంలో 15 గ్రుప్పుగా వెళ్లి విత్యతంగా ప్రచారం చేస్తున్నట్లు కేఎస్ఆర్ తెలిపారు.

గ్రీస్‌లో ఘోర రైలు ప్రమాదం 36 మంది మృతి

గ్రీస్‌లో ఘోర రైలు ప్రమాదం జరిగింది. మంగళవారం రాత్రి ప్యాసింజర్ రైలు, గూడ్స్ రైలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో 36 మంది మరణించారు. 85 మంది గాయపడ్డారు. గాయపడిన వారు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఏథెన్స్‌కు ఉత్తరాన 380కిమీ (235 మైళ్లు) దూరంలో ఉన్న లారిస్సా నగరానికి సమీపంలో ఈ ఘటన జరిగిందని అధికారులు తెలిపారు.

25 మందికి తీవ్ర గాయాలు అత్యంత వేగంతో రైళ్లు ఢీకొనడంతో బోగీలు పట్టాలు తప్పాయి. ముందున్న మూడు బోగీల్లో మంటలు చెలరేగాయి. దీంతో 36 మంది సజీవదహనమయ్యారు. ప్రమాదం జరిగినప్పుడు భారీ శబ్దం వచ్చినట్లు స్థానిక నివాసి వాసిలిస్ పోలిజోస్ చెప్పారు. ప్రమాదం జరిగిన సమయంలో అతను ట్రాక్ పక్కన నడుచుకుంటూ వెళ్తున్నాడు. 25 మంది తీవ్రంగా గాయపడినట్లు సమీపంలోని లారిస్సాలోని అనుపత్రి అధికారుల తెలిపారు.

మంగళవారం రాత్రి 7.30 గంటల ప్రాంతంలో రైలు ఏథెన్స్ నుంచి బయలుదేరినట్లు స్థానిక మీడియా తెలిపింది. గూడ్స్ రైలు థెస్సలోని నుంచి లారిస్సాకు వెళుతోంది. 1972లో లారిస్సా వెలుపల రెండు రైళ్లు ఎదురెదురుగా ఢీకొనడంతో 19 మంది చనిపోయారు. అయితే గ్రీస్ ఉన్న పురాతన రైల్వే వ్యవస్థను ఆధునీకరించాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయపడ్డారు.

రెండు రైళ్లు ఒకే ట్రాక్ పై రావడంతో ఈ ప్రమాదం జరిగింది. సిగ్నలింగ్ తప్పిదంతోనే ఇది జరిగినట్లు ప్రాథమికంగా గుర్తించారు. "ఇప్పుడు మా ప్రాధాన్యత గాయపడిన వారికి చికిత్స చేయడం, శిధిలాలలో తప్పిపోయిన వ్యక్తుల కనుగొనడం" అని ప్రభుత్వ ప్రతినిధి జియానిస్ ఒయికోనోమౌ చెప్పారు. మొత్తం 350 మందిలో 250 మంది ప్రయాణికులను బస్సుల్లో థెస్సలోనికి తరలించారు.

గుడ్లని ఇలా వండి తింటే బాడీలోని కొలెస్ట్రాల్ కరుగుతుందట

త్వరగా ఫుడ్ ప్రిపేర్ చేసుకోవాలన్నా, ఇంటికి వచ్చిన వారికి త్వరగా ఏదైనా హెల్తీ, టేస్టీ ఫుడ్ ప్రిపేర్ చేయాలన్నా.. తక్కువ ఖర్చుతోనే ఫుల్ పోషకాలున్న ఫుడ్‌ని తీసుకోవాలనుకున్నా గుడ్డుకి మించిన ఆప్షన్ ఏముంటదని చెప్పండి. గుడ్డుని ఉడికించి, ఫ్రై చేసి, కుర్మాలా చేసి, ఆమ్లెట్‌లా చేసి వామ్మో ఇలా చెప్పుకుంటూ ఎన్నో విధాలుగా ప్రిపేర్ చేసుకుని తినొచ్చు.

గుడ్డులోని పోషకాలు.. ఈ గుడ్డని చాలా మంది తినడానికి ఆసక్తి చూపిస్తారు. సాధారణంగా తెలుపు, గోధుమ రంగులో గుడ్లు లభిస్తాయి. ఇవి గుడ్డు మొత్తంలో 10 శాతం ఉంటే.. మొత్తం గుడ్డులో 60 శాతం తెల్లసొన, 30 శాతం పచ్చసొన ఉంటుంది.

గుడ్డులో మొత్తం తొమ్మిది ముఖ్య అమైనో యాసిడ్స్ ఉంటాయి. అందుకే గుడ్డులోని ప్రోటీన్‌ని హై క్వాలిటీ ప్రోటీన్ అని అంటారు. ఓ గుడ్డులో దాదాపు 6.3 గ్రాముల ప్రోటీన్‌తో పాటు, విటమిన్స్, ఖనిజాలు ఉంటాయి. వీటితో పాటు ఇందులో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. నిజానికి ఇందులో జీవ సున్నాగా ఉంటుంది.

చెడు కొలెస్ట్రాల్ దూరం.. గుడ్డులోని పచ్చసొన.. ఆరోగ్యానికి చాలా మంచిది. దీనిని తినడం వల్ల ఇందులోని ఒమేగా 3 ఫ్యాటి యాసిడ్స్ చేపలకు సమానమైనవి మంచి కొవ్వుని పెంచుతాయి. వీటితో పాటు బాడీలోని చెడు కొలెస్ట్రాల్ టెస్టోస్టెరాన్ ఉత్పత్తికి కూడా అవసరం. ఇది కండరాలను నిర్మించి, శక్తిని పెంచేలా చేస్తుంది.

కడుపు నిండిన భావన.. గుడ్డని తినడం వల్ల కలిగే మరో బెనిఫిట్స్ హై ప్యాట్, ప్రోటీన్స్ వీటిని బ్రేక్‌ఫాస్ట్‌లో తింటే రోజంతా యాక్టివ్‌గా ఉంటారు. రోజంతా యాక్టివ్‌గా ఉండేలా చేస్తుంది. బాడీని చురుగ్గా ఉండేందుకు బ్రేక్‌ఫాస్ట్‌లో 2 గుడ్లు తింటే బాడీకి కావాల్సిన ప్రోటీన్ అందుతుంది. వర్కౌట్ చేశాక తినడం మంచిది.

బరువు తగ్గడం.. మీరు గనుక బరువు తగ్గాలనుకుంటే హై ప్రోటీన్ ఉన్న వీటిని తినడం వల్ల ఎక్కువసేపు కడుపు నిండుగా ఉండడంతో ఎక్కువగా తినరు. అంతేకాకుండా బెల్లి ఫ్యాట్ తగ్గించేందుకు బాగా హెల్ప్ చేస్తుంది. దీని వల్ల బరువు తగ్గుతారు.

ఎలా తింటారనేది.. మీ డైట్‌లో గుడ్లని చేర్చడం వల్ల బరువు తగ్గడం అనేది మీరు వాటిని తీసుకునే పద్ధతిపై ఆధారపడి ఉంటుంది. మీరు ఆమ్లెట్, బాయిల్డ్, ఫ్రై చేసి ఎలా తింటే అందులోని పోషక విలువలు అలానే మారతాయి. గుడ్లని మీరు ఎలా అయినా తినొచ్చు. బ్రేక్‌ఫాస్ట్‌లో తినాలనుకుంటే బ్రోకలీ, కాలే, పాలకూర ఇలా లో కార్బ్స్ పుడ్స్‌తో కలిపి తినాలి. వీటిని చేసేటప్పుడు అయిల్ వాడొద్దు. అతిగా ఉడికిస్తే వీటిని పోషకాలను తగ్గేలా చేస్తుంది.

మొత్తానికి.. గుడ్లని ఇష్టంగా వండితే అందులోని పోషకాలు మనకి అందవు. వాటిని సరిగ్గా ఉడికిస్తేనే.. పోషకాలు బాడీకి అందుతాయని గుర్తుపెట్టుకోండి. అలానే తినాలని మర్చిపోవద్దు.

జిమ్‌లో వ్యాయామం చేస్తూ హార్ట్ అటాక్‌తో చనిపోయేవారి సంఖ్య రోజురోజుకి పెరిగిపోతోంది

ఈ మధ్య కాలంలో చాలా మంది యువకులు అకస్మిక గుండెపోటుతో అక్కడిక్కడే చనిపోతున్నారు. ముఖ్యంగా జిమ్‌లో వర్కౌట్ చేస్తే చనిపోయే వారికి సంఖ్య ఎక్కువగా ఉంది. రీసెంట్ గా హైదరాబాద్ లో ఓ పోలీస్ కానిస్టేబుల్ స్థానికంగా ఒక జిమ్ సెంటర్లో వ్యాయామం చేస్తూ గుండె పోటుతో మరణించారు. అలాంటి దురదృష్టకర ఘటన మరొకటి కర్నూలులో జరిగింది. ఒక సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా పనిచేస్తున్న 28ఏళ్ళ యువకుడు జిమ్ సెంటర్లో వ్యాయామం చేస్తూ గుండెపోటుతో మరణించాడు. ఇలా ఈ మధ్య కాలంలో చాలా మంది సెలబ్రెటీలు, సాధారణ ప్రజలు గుండెపోటుతో చనిపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇలా ఎందుకు జరుగుతున్నాయి. వ్యాయామం శరీరానికి మంచిదని మనం విన్నాం. అయితే వ్యాయామం చేస్తూ కుప్పకూలిపోతే...ఇటీవల కాలంలో ఎందుకు ఇలా జరుగుతున్నాయి?

నిశ్చల జీవనశైలిని అనుసరిస్తూ , రెగ్యులర్ గా వ్యాయామం చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వైద్యులు సూచిస్తుంటారు. వ్యాయామానికి స్త్రీ, పురుషుల మధ్య తారతమ్యం ఉండదు. చిన్నవారి నుంచి పెద్దల వరకు ఎవరైనా వ్యాయామం చేయవచ్చని విన్నాం. అయితే వృద్ధుల కంటే యువకులు వ్యాయామానికి మృత్యువాత పడుతుండడం నిజంగా బాధాకరం. వ్యాయామ సమయంలో అనేక మంది ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి.

సెలబ్రిటీలు ఈ తరహా మరణాలకు మినహాయింపు కాదు. జిమ్ చేస్తున్న సమయంలో ఒక్కసారిగా గుండెపోటు రావడం నిన్నటిది కాదు. గత ఏడాది టీవీ నటుడు సిద్ధాంత సూర్యవంశీ, రాజు శ్రీవాస్తవ, పునీత్ రాజ్‌కుమార్‌తో పాటు పలువురు ఇలాంటి కసరత్తులో మరణించారు. రోజురోజుకు ఇలాంటి కేసులు పెరిగిపోతున్నాయి.

ఇలా అకస్మికంగా గుండెపోటు రావాడానికి కారణం ఏంటి? ఇదంతా చూస్తుంటే ఒక ప్రశ్నగా అనిపించవచ్చు. ఇలా వ్యాయామం చేస్తున్నప్పుడు గుండెజబ్బులు ఎందుకు వస్తాయి? వ్యాయామం శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతుందని మరియు గుండె బాగా పనిచేస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. అయితే వ్యాయామం ఎక్కువగా చేయడం వల్ల గుండె భరించలేదా?

గుండెపోటు అంటే ఏమిటి? ఏదైనా సందర్భంలో, గుండె కండరాలకు అకస్మికంగా రక్త సరఫరా ఆగిపోతే, దానిని గుండెపోటు అంటారు. ప్రధానంగా గుండె కండరాలకు రక్తం అవసరం. అప్పుడే గుండె సక్రమంగా పని చేస్తుంది. కానీ గుండెపోటుకు చాలా కారణాలు ఉన్నాయి. వీటిలో అధిక రక్తపోటు, ధూమపానం, మధుమేహం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, మానసిక ఒత్తిడి, సరిగ్గా నిద్రపోకపోవడం, అతిగా మద్యం సేవించడం మొదలైనవి.

గుండెపోటు? దీనిని కార్డియాక్ అరెస్ట్ అని కూడా అనవచ్చు. విపరీతమైన వ్యాయామం చేసే సమయంలో గుండె రక్తనాళాలు, కండరాల కణజాలంలో విద్యుత్ అవాంతరాలు ఏర్పడి గుండెపోటుకు దారితీస్తుందని వైద్యులు చెబుతున్నారు.

గుండెపోటుకు సంబంధించిన లక్షణాలు కోవిడ్ మహమ్మారి తర్వాత ప్రజలలో హార్ట్ అటాక్ లు పెరుగుతున్నాయి. ముఖ్యంగా యువత ఎక్కువగా ఈ సమస్య బారిన పడుతున్నారు. వ్యాయామం చేస్తున్నప్పుడు గుండెపోటు. దీనికి సంబంధించి కొన్ని సూచనలు ముందుగా ఇవ్వబడతాయి ఛాతి నొప్పి ఛాతీలో ఒక రకమైన చికాకు కాళ్లు, చేతులు మొద్దుబారిపోతాయి అలసట సరిగా శ్వాస తీసుకోలేకపోవడం చెమట పట్టుట దవడ దంతాలు, మెడ, చేయి, వెన్ను, భుజం ఈ భాగాలలో నొప్పి వికారంగా అనిపిస్తుంది తలతిరగడం శరీరం సడలించే స్థాయికి అలసట

మహిళల్లో గుండెపోటు సంకేతాలు గుండెపోటు యొక్క లక్షణాలు స్త్రీలలో విభిన్నంగా కనిపిస్తాయి మరియు తక్కువ స్పష్టంగా లేదా పరిస్థితికి సంబంధం లేకుండా కనిపించవచ్చు. ఛాతీ నొప్పిని అనుభవించినా లేకున్నా స్త్రీలు గుండెపోటు యొక్క క్రింది లక్షణాలను అనుభవించవచ్చు: నిద్రకు ఆటంకాలు బలహీనత యొక్క ఆకస్మిక ఆగమనం శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వికారం, అజీర్ణం లేదా ఇతర జీర్ణ రుగ్మతలు వంటి లక్షణాలు వొళ్ళు నొప్పులు సాధారణ అనారోగ్యం యొక్క భావన వెనుక లేదా ఎగువ శరీర అసౌకర్యం.

నష్టాన్ని తగ్గించడానికి మరియు గుండెపోటు నుండి పూర్తిగా కోలుకునే అవకాశాలను పెంచడానికి, మీరు వీలైనంత త్వరగా వాటిని గుర్తించి, తక్షణ వైద్య సంరక్షణను కోరడం అత్యవసరం. చిన్న సూచనను కూడా తీవ్రంగా పరిగణించాలి మరియు తనిఖీ చేయాలి. మీరు ఈ సమస్యలలో ఏదైనా అనుభవిస్తే, వెంటనే వైద్యుడిని సంప్రదించండి. వీటిని ఎప్పటికీ నిర్లక్ష్యం చేయకండి... కొన్ని సందర్భాల్లో, మీ శరీరం భయంకరమైన సంకేతాలను ప్రదర్శిస్తూ ఉండవచ్చు, కాబట్టి మీ శరీరం వ్యక్తం చేస్తున్న సంకేతాలను విస్మరించవద్దు.

మర్చిపోయి కూడా వీటిని తినకండి

బ్రెయిన్ స్ట్రోక్ (పక్షవాతం) వస్తే ఎలాంటి మనిషైనా కుప్పకూలిపోవాల్సిందే. స్ట్రోక్ బారిన పడితే శరీరంలో సగభాగం చచ్చుబడిపోతుంది. మాట్లాడలేరు, నడవలేరు, తినలేరు.. ఏదీతమంతట తాము చేయలేరు. బ్రెయిన్ స్ట్రోక్ వస్తే తొలి గంటలో స్పందిస్తే శరీరంలోని అవయవాలను కాపాడుకోవచ్చని అంటున్నారు. స్ట్రోక్ వచ్చినప్పుడు శరీర సమతుల్యత దెబ్బతింటుంది. ముఖ అకృతి క్షీణత, చేతులు మెలితిప్పడం, పాదాలలో వక్రత వంటి లక్షణాలు కనిపిస్తాయి. మెదడులో సిరలు పగిలిపోవడం వల్ల స్ట్రోక్ సమస్య తలెత్తుతుంది. సిరల్లో ఫలకం పేరుకుపోయిన, అధిక రక్త పోటు ఉన్నవారికి కూడా ఇలాంటి సమస్యలే వస్తాయి. ప్రస్తుత రోజుల్లో చాలా మందిలో బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిన తర్వాత హెమరేజిక్ స్ట్రోక్ కు గురవుతున్నారు. దీని కారణంగా కొంత మంది ప్రాణాపాయ స్థితిలో పడుతున్నారు.

నిత్యం తీసుకునే పలు రకాల ఆహారాల వల్ల ఇలాంటి సమస్యలు వస్తాయని అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా బ్రెడ్‌తో తయారు చేసే ఆహారాలకు దూరంగా ఉండాలంటున్నారు. బ్రెడ్‌లో సోడియం లేబుల్ అధిక పరిమాణంలో లభిస్తుంది. వీటిని అధిక రక్తపోటు సమస్యలతో బాధపడుతున్నవారు తినడం వల్ల వారికి ప్రాణాంతకంగానూ మారే అవకాశాలున్నాయి. శాండ్‌విచ్‌లు తినే అలవాటున్నవారు అతిగా తినడం మానుకోవడం మంచిదని అభిప్రాయపడుతున్నారు. అంతేకాకుండా సోడియం కలిగిన ఆహారాలు అతిగా తీసుకున్న ఇలాంటి సమస్యలు తలెత్తుతాయి. అధిక రక్తపోటుతో బాధపడుతున్నవారు గుడ్లు ఎక్కువగా తినడం వల్ల కూడా ఇలాంటి సమస్యలు వస్తాయని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు. ఇలాంటి వారు గుడ్లు, ఆమ్లెట్ ప్రతి రోజూ తినడం వల్ల మెదడు సిరలు పగిలిపోయే ప్రమాదం ఎక్కువట. హై బీపీ ఉన్నవారు వేపుళ్లు తినడం మానుకోవాలి. అధిక రక్తపోటు ఉన్నవారు ఈ విధమైన ఆహారాలకు దూరంగా ఉండటం వల్ల బ్రెయిన్ స్ట్రోక్ సమస్య తలెత్తకుండా జాగ్రత్తపడవచ్చని అంటున్నారు.

వీటిని నానబెట్టిన తర్వాత తింటే డబుల్ బెనిఫిట్స్

మీరు పచ్చిగా లేదా నానబెట్టి తినగలిగే అనేక ఆహారాలు ఉన్నాయి. అయితే పచ్చిగా తినకుండా నానబెట్టి తింటే శరీరానికి ఎక్కువ పోషకాలు అందుతాయని మీకు తెలుసా. మీరు నానబెట్టిన ఆహారాన్ని తింటే, అది మీ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. దీనితో పాటు, అవి నానబెట్టిన తర్వాత జీర్ణం కావడం కూడా సులభం. ఇలాంటి పరిస్థితుల్లో పచ్చిగా కాకుండా నానబెట్టి తింటే ఆరోగ్యానికి మేలు చేసే ఆహారాలు ఏవో ఈరోజు మీకు చెప్పబోతున్నాం.

నానబెట్టి తినాల్సిన ఆహారాలు బాదంపప్పులు నానబెట్టిన బాదంపప్పులను రోజూ తింటే, అది మీ శరీరంలోని చెడు కొలెస్ట్రాలను తగ్గించడంలో సహాయపడుతుంది. అదే సమయంలో, నానబెట్టిన బాదం అధిక రక్తపోటు సమస్యను తొలగించడంలో చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

మెంతి గింజలు నానబెట్టిన మెంతి గింజల్లో మంచి మొత్తంలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది, ఇది మీ శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో సహాయపడుతుంది. దీనితో పాటు, నానబెట్టిన మెంతులు మధుమేహ రోగులకు దివ్యౌషధంగా పని చేస్తాయి.

ఎండుద్రాక్ష నానబెట్టిన ఎండుద్రాక్షలో అధిక ఐరన్ వంటి అనేక యాంటీ-ఆక్సిడెంట్లు ఉంటాయి, ఇవి మీ శరీరంలోని రక్తపు లోపాన్ని తీర్చడంతో పాటు, అనేక చర్మ సమస్యలకు కూడా మేలు చేస్తాయి. మీరు చాలా సన్నగా ఉన్నట్లయితే, నానబెట్టిన ఎండుద్రాక్షను తీసుకోవడం వల్ల బరువు పెరగడంలో సహాయపడుతుంది.

అత్తి పండ్లను రోజూ నానబెట్టిన అత్తి పండ్లను తింటే, మలబద్ధకం, అసిడిటీ వంటి పొట్టకు సంబంధించిన అనేక సమస్యల నుండి బయటపడతారు. అందుకే పచ్చిగా తినకూడదు, నానబెట్టి తినాలి.

వాల్‌నట్ మీరు నానబెట్టిన వాల్‌నట్‌లను రోజూ తీసుకుంటే, అది మీ మెదడు, జ్ఞాపకశక్తి రెండింటినీ మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా నానబెట్టిన వాల్‌నట్‌లను తినడం వల్ల మీకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

శరీరానికి విటమిన్ బి12 ఎందుకు అవసరం, ఎలాంటి ఆహార పదార్థాలు తీసుకోవాలి

శరీర నిర్మాణంలో విటమిన్లు, ప్రోటీన్ల పాత్ర కీలకం. మనిషి ఆరోగ్యంగా ఉండేందుకు ఇవి దోహద పడతాయి. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు చాలా రకాల పోషకాలు అవసరం కాగా..అందులో అతి ముఖ్యమైంది విటమిన్ బి12. విటమిన్ బి12 అనేది ఎనిమియాను సైతం దూరం చేస్తుంది. విటమిన్ బి12 లోపాన్ని సరిచేసేందుకు ఎలాంటి ఆహారాన్ని తీసుకోవాలో పరిశీద్దాం.

వైట్ ఫుడ్స్ : విటమిన్ బి12 లోపాన్ని దూరం చేసేందుకు డైట్‌లో పాలు, పెరుగు, పాల ఉత్పత్తులను సేవించాల్సి వస్తుంది. ఈ వస్తువుల్ని తీసుకోవడం వల్ల శరీరంలో విటమిన్ బి12 లోపం దూరమౌతుంది. మీకు తరచూ అలసట సమస్య ఎదురౌతుంటే..విటమిన్ బి12 లోపమున్నట్టు అర్థం చేసుకోవాలి. విటమిన్ బి12 లోపముంటే పాల ఉత్పత్తుల్ని డైట్‌లో చేర్చుకోవాలి.

పండ్లు, కూరగాయలు : విటమిన్ బి12 లోపంతో బాధపడేవాళ్లు డైట్‌లో చామ, బంగాళదుంప, మష్రూమ్ వంటివి డైట్‌లో చేర్చుకోవాలి. దీంతో పాటు మటర్‌లో కూడా విటమిన్ బి12 పుష్కలంగా ఉంటుంది. పండ్లు, కూరగాయలతో పాటు నాన్‌వెజ్ తినేవారైతే చేపలు, మాంసం, గుడ్లు డైట్‌లో భాగంగా చేసుకుంటే విటమిన్ బి12 లోపం తొలగిపోతుంది.

ఓట్‌మీల్, తృణధాన్యాలు : ఓట్‌మీల్‌లో విటమిన్ బి12 పెద్దమొత్తంలో ఉంటుంది. దీనికోసం డైట్‌లో ఓట్‌మీల్‌తో పాటు మజ్జిగ, కార్న్‌ఫ్లెక్స్ తీసుకుంటే మంచి ఫలితాలుంటాయి. ఇక తృణధాన్యాల్లో సైతం పోషక పదార్థాలు పుష్కలంగా ఉంటాయి. ముఖ్యంగా విటమిన్ బి12 సహా ఇతర విటమిన్లు చాలా ఎక్కువగా ఉంటాయి. విటమిన్ బి12 లోపాన్ని సరిజేసేందుకు తృణధాన్యాలు మంచి ప్రత్యామ్నాయం కాగలవు.

శరీరాన్ని ఎందుకు డీటాక్స్ చేయాలి, డీటాక్స్ చేసే పద్ధతులేంటి

ఆధునిక జీవనశైలి కారణంగా వివిధ రకాల ఆహారపు అలవాట్లతో అనారోగ్య సమస్యలు ఉత్పన్నమౌతుంటాయి. ముఖ్యంగా బయటి తిండి తినడం వల్ల కడుపు సంబంధిత సమస్యలు తలెత్తుతుంటాయి. ఈ పరిస్థితుల్లో శరీరాన్ని డీటాక్స్ చేయాల్సి ఉంటుంది.

బయటి తిండి తిన్నప్పుడు శరీరాన్ని తప్పనిసరిగా డీటాక్స్ చేయాలి. ఎందుకంటే డీటాక్స్ చేయడం వల్ల శరీరంలోని విష పదార్థాలు బయటకు తొలగిపోయి శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. చాలా సందర్భాల్లో ఆహారపు అలవాట్లు సరిగ్గా లేకపోవడం వల్ల వివిధ రకాల వ్యాధులు చుట్టుముడుతుంటాయి. ఇలాంటి పరిస్థితుల్లో బాడీని డీటాక్స్ చేస్తే శరీరం ఫిట్‌గా ఉంటుంది. మరి డీటాక్స్ చేయాలంటే ఏం చేయాలో తెలుసుకుందాం..

డీటాక్స్ చేసే పద్ధతులు

నిమ్మ: నిమ్మకాయలో సోడియం, ఐరన్, విటమిన్ సి అధికంగా ఉంటాయి. నిమ్మరసం తాగడం వల్ల చాలా రకాల సమస్యలు దూరమౌతాయి. శరీరాన్ని డీటాక్స్ చేసేందుకు నిమ్మ అద్భుతంగా పనిచేస్తుంది. నిమ్మరసంతో ఇమ్యూనిటీ వృద్ధి చెందడమే కాకుండా..విష పదార్థాలు చాలా సులభంగా తొలగిపోతాయి. అందుకే శరీరాన్ని డీటాక్స్ చేసేందుకు రోజూ నిమ్మరసం తాగడం చాలా మంచిది.

కాలిఫ్లవర్: కాలిఫ్లవర్ అనేది శరీరానికి చాలా చాలా మంచిది. దీంతో అద్భుతమైన ప్రయోజనాలున్నాయి. కాలిఫ్లవర్ తినడం వల్ల శరీరం డీటాక్స్ అవుతుంది. ఎందుకంటే కాలిఫ్లవర్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. శరీరాన్ని డీటాక్స్ చేయడంలో పాటు కడుపుని కూడా ఆరోగ్యంగా ఉంచుతుంది. కాలిఫ్లవర్ సలాడ్ రూపంలో కూడా తీసుకోవచ్చు.

కొబ్బరి నీళ్లు: కొబ్బరి నీళ్లను అమృతంతో పోల్చవచ్చు. ఆరోగ్యానికి అంత మంచివి. శరీరాన్ని డీటాక్స్ చేయడంలో కొబ్బరి నీళ్లను మించినవి లేవు. కొబ్బరి నీళ్లు తాగడం వల్ల శరీరంలోని విష పదార్థాలు బయటకు తొలగి..శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో సోడియం, పొటాషియం, విటమిన్ సి పెద్దమొత్తంలో ఉంటుంది. శరీరం డీటాక్స్ అయితే ఇమ్యూనిటీ కూడా పెరుగుతుంది.

వెల్లుల్లి ఎవరెవరు తినకూడదు, తింటే ఏమౌతుంది

వెల్లుల్లి ఆరోగ్యానికి మంచిదన్నప్పుడు కొందరు మాత్రం తినకూడదనడంలో అర్థమేంటనే ప్రశ్నలు రావచ్చు. కానీ నిజమే. వెల్లుల్లిలోని పోషక గుణాలు ఆరోగ్యానికి మేలు చేకూర్చినా..వెల్లుల్లి స్వభావరీత్యా కొందరికి హాని కల్గిస్తుంది. ఆ జాగ్రత్తలు పాటించాల్సిందే.

వెల్లుల్లిని సాధారణంగా వంటల్లో రుచి కోసం ఉపయోగిస్తుంటారు. ఇందులో ఉండే వివిధ రకాల పోషక గుణాల కారణంగా వెల్లుల్లిని ఔషధంగా కూడా వెలుస్తారు. చాలా రోగాల్ని వెల్లుల్లితో నయం చేయవచ్చని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. కీళ్ల నొప్పులకు వెల్లుల్లి అద్భుతంగా ఉపయోగపడుతుంది. ఆరోగ్యపరంగా వెల్లుల్లి మంచిదైనా స్వభావరీత్యా కొందరు వెల్లుల్లి పొరపాటున కూడా తినకూడదు. ఎందుకు, ఏంటనేది తెలుసుకుందాం.

వెల్లుల్లి ఎవరెవరికి మంచిది కాదు

ఎసిడిటీ: ఎసిడిటీ సమస్య అధికంగా ఉంటే వెల్లుల్లి ఎట్టి పరిస్థితుల్లోనూ తినకూడదు. వెల్లుల్లికి పూర్తి దూరం పాటించాలి. ఎందుకంటే స్వభావరీత్యా వెల్లుల్లిలో ఎసిడిటీ గుణాలున్నందున ఆ సమస్య ఉన్నవాళ్లు తింటే ఛాతీలో మంట పుడుతుంది. ఎసిడిటీతో బాధపడేవాళ్లు వెల్లుల్లికి దూరంగా ఉండటం మంచిది.

చెమట వాసన: చాలామందికి చెమటలో దుర్వాసన వస్తుంటుంది. ఈ సమస్య ఉన్నవాళ్లు వెల్లుల్లి తింటే ఆ సమస్య మరింత పెరుగుతుంది. వెల్లుల్లిలో ఉండే సల్ఫర్ కాంపౌండ్ అనేది ఎక్కువసేపు నోటి నుంచి దుర్వాసనకు కారణమౌతుంది. అటువంటప్పుడు వెల్లుల్లికి దూరంగా ఉండాలి. లేకపోతే మీ సమస్య మరింత పెరుగుతుంది.

గుండె మంట: వెల్లుల్లి రోజూ తినడం వల్ల గుండె సంబంధిత సమస్యలు ఉత్పన్నం కావచ్చు. ఎందుకంటే వెల్లుల్లి తినడం వల్ల కడుపులో ఎసిడిటీ పెరుగుతుంది. దాంతో గుండెలో మంట, కడుపు సంబంధిత సమస్యలు ఉత్పన్నమౌతాయి. అంటే వెల్లుల్లి ఉపయోగం ఎప్పుడూ మోతాదు మించకూడదు.

సర్జరీ: ఏదైనా సర్జరీ చేయించుకుని ఉంటే వెల్లుల్లికి దూరంగా ఉండాలి. వెల్లుల్లి వల్ల సర్జరీ గాయం పై ప్రభావం పడుతుంది. సర్జరీకు 2-3 వారాల ముందే వెల్లుల్లి తినకూడదని వైద్యులు చెబుతుంటారు. లేకపోతే సర్జరీ వికటించే అవకాశాలున్నాయి.

జగనన్న ఇళ్ల నిర్మాణం పనులు పరిశీలించిన ఎంపీపీ సూరిబాబు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి మండలం తగరంపూడి గ్రామ సచివాలయం పరిధిలో గల జగనన్న కాలనీ లో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు బుధవారం పర్యటించారు .అక్కడ జరుగుతున్న జగనన్న కాలనీ ఇళ్ళ నిర్మాణం పనులు ఆయన పరిశీలించిఉగాది నాటికి పనులను త్వరగా పూర్తి చెయ్యాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ఇళ్ల లబ్దిదారులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కే ధర్మారావు,హౌసింగ్ ఏఈ యుగంధర్ ,సర్పంచ్ యాదగిరి అప్పారావు వైస్ ఎంపీపీ అయిత ఆనంద రాము, వెంకుపాలెం సర్పంచ్ అర్ నాగేశ్వరరావు, మమిడిపాలెం ఎంపీటీసీ బి అప్పలనాయుడు ,గ్రామ కార్యదర్శులు ఎస్తేరు,వెంకటేష్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవి రావుకు న్యాయవాదులు అండగా నిలవాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి ప్రజా వ్యతిరేక పాలనకు ఎమ్మెల్సీఎన్నికల ద్వారా బుద్ధి చెప్పాలనీ స్థానిక న్యాయవాదులను మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ మాజీ శాసన మండల సభ్యుడు బుద్ధ నాగ జగదీశ్వరరావు కోరారు.వైకాపా ప్రభుత్వంలో న్యాయ వ్యవస్థపైనే దాడులు జరుగుతున్నాయని గుర్తుచేశారు.న్యాయవాదులే న్యాయ రక్షకులుగా ఉన్నారని అన్నారు. బుధవారం అనకాపల్లి పట్టణంలోనీ స్థానిక కోర్టు కాంప్లెక్స్ లోఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా అనకాపల్లి బార్ అసోసియేషన్ హాల్ లో న్యాయవాదులతో జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి లిపీలా , పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు బుద్ధ పాల్గొన్నారు.ఈ సందర్భంగా టీడీపీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావుమాస్టారు కి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని కోరారు. విధాన సభకు ఉన్నత విద్యావంతులను పంపితేనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు.ప్రస్తుత రాష్ట్ర పరిస్థితులకు కారణమైన వైకాపా నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలని కోరారు.ఈ సంధర్భంగా అనకాపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.రాజశేఖర్ ని, సెక్రెటరీ ఎస్. దివాకర్ కీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీపీ సెల్ ఉపాధ్యక్షులు మాదం శెట్టి నీలబాబు, రాష్ట్ర టీపీ సాధికార కన్వీనర్ మళ్ళ సురేంద్ర, అర్బన్ జిల్లా కార్యదర్శి పోలారపు త్రినాథ్, తలారి లక్ష్మి ప్రసాద్, కాండ్రేగుల సత్యనారాయణ, బుద్ధ కాశి విశ్వేశ్వరరావు మాస్టారు, ఆళ్ల జగన్ తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు నేతలపై అక్రమ కేసు కొట్టివేత

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): 2020 కోవిడ్ సమయంలో పరవాడ రాంక్ ఫార్మాసిటీలో జరిగిన ప్రమాదంలో ఇద్దరు కార్మికులు మృతి చెందిన ఘటనపై విశాఖ కేజీహెచ్ లో కార్మిక కుటుంబాలను పరామర్శించడానికి వెళ్లిన సందర్భంలో విశాఖపట్నం వన్ టౌన్ పోలీసులు కోవిడ్ నిబంధనలను అతిక్రమించారనే పేరుతో అక్రమ అరెస్టులు చేసి తేదీ 16- 9 -2020న వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో సిసి నెంబర్ 2273 /2020 పేరుతో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ నరసింగరావు, మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్ యూనియన్ ఆల్ ఇండియా నాయకులు టి.కామేశ్వరరావు రాష్ట్ర నాయకులు కె.చంద్రమౌళి, సిఐటియు అనకాపల్లి జిల్లా కోశాధికారి వి.వి. శ్రీనివాసరావు , బిల్లింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు బి వెంకట్రావులపై అక్రమ కేసు బనాయించారు. నాటి నుంచి నేటి వరకు కేసు విచారణ విశాఖపట్నం జిల్లా చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీమతి ఎన్. పద్మావతి నేతృత్వంలో కేసు విచారణ జరగగా, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకురాలు శ్రీమతి కె.పూర్ణిమ లాయర్ గా వ్యవహరించారు. ఈ కేసును నేడు తుది తీర్పు వెలువడింది. ఈ కేసులో ఎటువంటి వాస్తవం లేదని నిరూపితం కాలేదని కేసును కొట్టివేస్తున్నట్టు జడ్జి తెలియజేశారు. సిఐటియు నాయకులు పై ఉద్దేశపూర్వకంగా పోలీసులు బదలాయిస్తున్న కేసులు ఎప్పుడూ రుజువు కావటం లేదని రాష్ట్ర ప్రభుత్వం తన నిర్భంద చర్యలలో పోరాటాలను, ఉద్యమాలను అణచివేయాలనే దురుద్దేశంతో అక్రమ కేసులు బనాయిస్తుందని ఇటువంటి కేసులకు ఎన్నడు సిఐటియు నాయకులు జడవరని మరొక్కసారి ఈ కేసు ద్వారా రుజువైందని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ నర్సింగరావు ఈ సందర్భంగా అన్నారు. ఈ కేసులో మంచి వాదనలు వినిపించిన అడ్వకేట్ శ్రీమతి కే పూర్ణిమ గారికి సిఐటియు నేతలందరూ కృతజ్ఞతలు తెలియజేశారు.

వైభవంగా శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి మహాస్వామి వారి శోభాయాత్ర

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలో ప్రసిద్ధి చెందినశ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయానికి శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకరాచార్య శ్రీ శంకర్ విజయేంద్ర సరస్వతి మహాస్వామి వారుఅనకాపల్లి వచ్చిన సందర్భంగా మంగళవారం రాత్రి స్థానికరింగ్ రోడ్డు జంక్షన్ నుండి శోభాయాత్ర వైభవంగా జరిగింది. ముందుగా జయేంద్ర సరస్వతి మహాస్వామిని ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. స్వామి వార మూడు రోజులు పాటు ఆలయంలో వేంచేసి ఉంటారని ఆలయ నిర్వాహకులు తెలిపారు బుధవారం ఉదయం స్వామివారిని అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బివి సత్యవతి విష్ణుమూర్తి దంపతులు ,మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, కార్పొరేటర్ మందపాటి సునీత, జానకిరామరాజు దంపతులు, జిల్లా దేవదాయ శాఖ అధికారి బుద్ధ మహాలక్ష్మి నగేష్, శ్రీ నూకాంబిక దేవస్థానం అర్చకులు, దర్శించుకుని ఆశీస్సులు తీసుకున్నారు.ఈ కార్యక్రమాలు. ఆలయ అధ్యక్షులు బిల్లపాటి కృష్ణకుమార్,ఆలయ కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు, ఉత్సవ కమిటీ చైర్మన్ పువ్వుల శ్రీనివాసరావు. భక్తులు పాల్గొన్నారు.

అరిలోవ భారతి స్కూల్ లో నేషనల్ సైన్స్ డే

అరిలోవ, (విశాఖ సమాచారమ్): విశ్వ వైజ్ఞానిక రంగంలో మనదేశ కీర్తి పతాకాన్ని ఎగురవేసిన భారతరత్న, నోబెల్ బహుమతి గ్రహిత, భౌతిక శాస్త్రవేత్త సి.వి.రామన్ ను స్ఫూర్తిగా తీసుకోవాలని స్థానిక భారతి విద్యాసంస్థల అధినేత ఎమ్ వి రావు అన్నారు. "నేషనల్ సైన్స్ డే" ను పురస్కరించుకొని బుధవారం పాఠశాల ప్రాంగణంలో ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త చంద్రశేఖర్ వెంకటరామన్ చిత్రపటానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు పూల మాలలు వేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్ వి రావు మాట్లాడుతూ 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ ను కనుగొన్నారని తెలిపారు.దీన్ని పురస్కరించుకొని రామన్ కు 1930లో నోబెల్ బహుమతి అందచేశారన్నారు. 1986లో ఫిబ్రవరి 28న "నేషనల్ సైన్స్ డే" గా భారత ప్రభుత్వం ప్రకటించిందన్నారు. "నా మతం సైన్స్.. దానినే జీవితాంతం ఆరాధిస్తాను" అన్న సి.వి.రామన్ సందేశంను ఈ సందర్భంగా విద్యార్థులకు అయన గుర్తు చేశారు. పాఠశాల ప్రాంగణంలో గల యాభై మంది సైంటిస్ట్ ల చిత్రపటాల తో పాటు మరియు విద్యార్థుల ఫ్లోటింగ్ హౌస్ ఫర్నిలెడ్, వ్యాక్యూమ్ క్లీనర్, హా లోగ్రామ్, పోలి తన్నల్ వాటర్ అలారం, ఎయిర్కూలర్, వర్షం నీరు నిల్వ వుంచే పద్ధతి, మొదలైనవి విద్యార్థుల సుమారుగా వంద నమూనాలు విద్యార్థులు తయారు చేయడం జరిగినది. వైజ్ఞానిక సంబంధిత నమూనాలను ప్రదర్శించిన విద్యార్థులను ఎమ్ వి రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయులు మలేశ్వరి, శర్మ, అఖిల తదితర్లు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించి సంక్షేమ పథకాలను అమలుచేయాలని ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటీయూసీ అనుబంధం)అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కోన. లక్ష్మణ డిమాండ్ చేశారు మండలం లోని మూల పేట గ్రామం లో బుధవారం నిర్వహించిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల కోసం ఏఐటీయూసీ నాయకత్వంలో దశాబ్దాల పోరాటం ద్వారా భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని సాధించుకున్నారని, దీని ద్వారా సంక్షేమ బోర్డు నమోదైన కార్మికులు అనేక సౌకర్యాలు పొందుతున్నారన్నారు. దేశవ్యాప్తంగా సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులు కు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూంటే మన రాష్ట్రం లో వైసిపి ప్రభుత్వం అమలు చేయకపోవడం దుర్మార్గం అన్నారు.మరో పక్క నిర్మాణరంగం సామగ్రి ధరలు భారీగా పెరగడం వల్ల నిర్మాణాలు తగ్గి పనులు నిలిపివేయడం తో భవన నిర్మాణకార్మికులుఆకలి తో రోడ్డున పడ్డారన్నారు. కరోనా సమయంలో భవన నిర్మాణకార్మికులు ఉపాధి కోల్పోయారని వారికి రూ. 10వేలు చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు.సంక్షేమ బోర్డు నిధులు వాడుకుంటూ కార్మికులను నిలువునా మోసం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం చిత్తశుద్ధితో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయకుండా భవన నిర్మాణ కార్మికులతో చెలగాడ మాడితే గత ప్రభుత్వానికి పట్టిన గత ఈ ప్రభుత్వానికి పడుతుందని, రానున్న ఎన్నికల్లో గద్దె దింపుతామని లక్ష్మణ హెచ్చరించారు.సమావేశం లో ఆలం. శంకర్, చిన్న. చిన్న,మారేడి పూడి. సత్యనారాయణ పల్ల. నర్సింగరావు, ఉప్పిలి. సత్తిబాబు, అదినారాయణ, రామునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహ నిషేధ చట్టం పటిష్ట అమలుకు సమన్వయంతో పనిచేయాలి



కాకినాడ, (విశాఖ సమాచారమ్): బాల్య వివాహ నిషేధ చట్టం-2006ను పటిష్టంగా అమలుచేసేందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో, బృంద స్ఫూర్తితో పనిచేయాలని కాకినాడ ఆర్డీవో బీవీ రమణ అన్నారు. బుధవారం కలెక్టరేట్ విధానగౌతమి సమావేశ మందిరంలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు, చిన్నారులపై లైంగిక దాడులు, చైల్డ్ బెగ్గింగ్‌తో పాటు గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో అనాధలు, పాక్షిక అనాధల గుర్తింపు ప్రక్రియ తదితర అంశాలపై కాకినాడ డివిజన్ స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆర్డీవో బీవీ రమణ మాట్లాడుతూ బాల్య వివాహ నిషేధ చట్టం పటిష్ట అమలుకు, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఐసీడీఎస్ అధికారులు, సిబ్బంది.. రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు, సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని సూచించారు. ప్రధానంగా బ్లాక్‌స్పాట్స్‌పై దృష్టిసారించాలన్నారు. బాల్య వివాహ నిషేధ చట్టం పరిధిలో ఉల్లంఘనలకు కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. బాల్య వివాహాలపై 1098 (చైల్డ్ హెల్ప్‌లైన్), 100 (పోలీస్)కు ఫోన్ చేసి సమాచారమివ్వాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సచివాలయ, వాలంటీర్ వ్యవస్థలను ఉపయోగించుకొని, జన జాగృతి ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తూ బాల్య వివాహాలు జరక్కుండా చూడాలని ఆర్డీవో రమణ సూచించారు. కార్యక్రమం సందర్భంగా ఆర్డీవో.. ఏపీ ఎస్‌సీపీసీఆర్ సభ్యురాలు టి.ఆదిలక్ష్మి, అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులతో కలిసి బాల్య వివాహం అంటే బాలల వేధింపే శీర్షికతో రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు.

బాలల హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యం: ఏపీ ఎస్‌సీపీసీఆర్ సభ్యురాలు టి.ఆదిలక్ష్మి

ఏపీ ఎస్‌సీపీసీఆర్ సభ్యురాలు టి.ఆదిలక్ష్మి మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణకు సమన్వయ శాఖల అధికారులు సమష్టిగా కృషిచేయాలన్నారు. గ్రామ, మండల స్థాయి బాలల హక్కుల పరిరక్షణ కమిటీలు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో సమర్థవంతంగా పనిచేయడం ద్వారా బాలల హక్కులను కాపాడొచ్చని పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచి పూర్తి మార్పురావాలని ఆకాంక్షించారు. ఐసీడీఎస్ పీడీ కె.ప్రవీణ మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని.. ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మన పిల్లలకు బంగారు భవిష్యత్తు అందించేందుకు బాల్య వివాహ రహిత జిల్లాగా కాకినాడ జిల్లాను మార్చేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలు, గ్రామ, మండల సమాఖ్యల సమావేశాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా మంచి ఫలితాలుంటాయని తెలిపారు. బాల్య వివాహాలపై ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెం.13లోని అంశాలను డీసీపీవో సీహెచ్ వెంకటరావు వివరించారు. సమావేశంలో డీఈవో కేవీఎస్‌ఎస్ అన్నపూర్ణ, చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ బి.శ్రీనివాసరావు, సీడీపీవో దుర్గాదేవి, మెడికల్ ఆఫీసర్ డా. ఎల్.పావని, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సమన్వయ శాఖల అధికారులు తదితరులు హాజరయ్యారు.

హైపర్‌వాల్యూ ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్ షాప్సీ బై ఫ్లిప్‌కార్ట్ బ్రాండ్ ప్రచార కర్తగా సారా అలీఖాన్

బెంగళూరు, (విశాఖ సమాచారమ్): భారత్ యొక్క అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న హైపర్‌వాల్యూ ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్ షాప్సీ బై ఫ్లిప్‌కార్ట్ నేడు తమ నూతన ప్రచారంను తమ బ్రాండ్ ప్రచారకర్త సారా అలీఖాన్‌తో కలిసి విడదల చేసింది. ఈ ప్రచారానిన ప్రధానంగా, ఈ ప్లాట్‌ఫామ్ యొక్క సరసమైన ధరలు మరియు విస్తృత శ్రేణి ఉత్పత్తులు మరీ ముఖ్యంగా విలువను కోరుకునే వినియోగదారులను దృష్టిలో పెట్టుకుని తీర్చిదిద్దారు. ఈ టీవీసీని భారతీయ కుటుంబాలు, తల్లిదండ్రులు తమ పిల్లలు షాపింగ్ కోసం ఎక్కువ డబ్బు ఖర్చు పెట్టడాన్ని సహించరు అనే నేపథ్యంలో తీర్చిదిద్దారు.ఈ ప్రచారంలో ఏ విధంగా ఆన్‌లైన్‌లో షాప్సీపై షాపింగ్ చేయడం అనేది అత్యంత అందుబాటు ధరలో ఉంటుందనేది తెలపడంతో పాటుగా కుర్తీలు, చీరలు, వాచీలు, గృహ ఉత్పత్తుల విభాగాలలో అత్యుత్తమ విలువను పొందవచ్చనేది తెలుపుతుంది. సారా అలీఖాన్ కథానాయికగా కనిపించే ఈ ప్రచార చిత్రం ద్వారా భారత్ వినియోగదారుల కోసం అత్యంత అందుబాటుధరలలోని షాపింగ్ గమ్యస్థానంగా షాప్సీ నిలుస్తుందనేది వెల్లడిస్తారు.

లియో బర్నెట్ అర్బాన్ద్ నేపథ్యీకరించడంతో పాటుగా సృష్టించిన ఈ ప్రచారంలో భాగంగా సృష్టించిన ప్రకటన చిత్రం ఆన్‌లైన్ షాపింగ్‌కు సంబంధించి కుటుంబ సభ్యుల మధ్య జరిగే సంభాషణలను వెల్లడిస్తుంది. సాధారణంగా అత్యధిక శాతం భారతీయ కుటుంబాలు తమను తాము ఈ ప్రచారంలో చూసుకోవచ్చు.

ఈ ప్రచారం గురించి అదర్ పీనన్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అండ్ హెడ్-న్యూ బిజినెస్, ఫ్లిప్‌కార్ట్ మాట్లాడుతూ "షాప్సీ వద్ద, మేము నిరంతరమూ అందుబాటు ధరలలో షాపింగ్ అనుభవాలను అందించాలని ప్రయత్నిస్తూనే ఉంటాము. సరసమైన ధరలు, విస్తృత శ్రేణి ఎంపిక, భారతదేశవ్యాప్తంగా లభ్యత, తాజా ధోరణులు మరియు మారుతున్న వినియోగదారుల అవసరాల సమ్మేళనంలా ఇది ఉంటుంది.

5న విద్యా హక్కు చట్టం 25%ఉచిత సీట్లు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పేద బాలకు ప్రైవేట్ Unaided Schoolsలో 25,శాతం మొదటి తరగతి లో ఉచిత సీట్లు. విద్యా హక్కు చట్టం ప్రకారం.కేటాయింపునకు సంబంధించిన రాష్ట్ర విద్యా శాఖ జీ. ఒ.నంబర్ 24 ను జారిచే సి న నేపథ్యం లో జీ. ఓ పై అవగాహన.సూచనలు .అమలు తీరు.గురుంచి .సలహాలు తెలుసు కొని ప్రభుత్వ దృష్టికి తేవాలని .ఈ నెల 5 న ఆదివారం ఉదయం పది గంటలకు డాక్టర్ లంకపల్లి బుల్లయ్య. college ప్రాంగణం లో గల గాంధీ సెంటర్ లో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నారు.బాల వికాస ఫౌండేషన్ మరియు.రైట్ టు ఎడ్యుకేషన్ ఫోరమ్ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్నారు ఈ సమావేశం లో డి.ఎస్.నేషనల్ లా యూనివర్సిటీ వ్యవస్థాపక వైస్ ఛాన్సలర్ ఆచార్య y.Satyanarayana.. మా జి శాసన మండలి సభ్యులు లు ఎం.వి.ఎస్.శర్మ,ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పూర్వ వైస్ ఛాన్సలర్ ఆచార్య వి.బాలమోహన్ దాస్ తదితరులు పాల్గొనున్నారు. వివరాలకు నిర్వాహకులు న ర వ ప్రకాశరావు ను 9032477463లో సప్రదించ వినతి.

రోడ్డు ప్రమాదంలో ఒక్కరు మృతి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): బుల్లెట్ పై ఇద్దరు వ్యక్తులు వెలుచుండగా వారి వెనకనే వస్తున్న టాంకర్ లారీ డీ కొట్టడం వలన ఒకరు మృతి చెందగా ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. బుల్లెట్ పై వెళుతున్న ఇద్దరు వ్యక్తులు ఒకరు లారీ వైపు ఒకరు, ఎడమవైపు పడిపోయినందున ఇద్దరికీ తీవ్ర గాయాలు తగిలాయి. సంఘటన స్థలానికి చేరుకున్న ట్రాఫిక్ పోలీసులు. దెబ్బలు తగిన వ్యక్తులు ఇద్దరినీ ఆటోపై మర్రిపాలెం సురక్ష హాస్పిటల్ కు తరలించారు. విష్ణువర్ధన్(28) సాఫ్ట్వేర్ ఉద్యోగం వర్క్ ఫ్రం హోం ఉప్పాద భాగ్యరాజు (21). బైక్ డ్రైవ్ చేస్తున్న వాయిల పల్లి విష్ణువర్ధన్ ఆటో తీసుకెళ్తుండగా మార్గమధ్యం లో చనిపోయినట్లు డాక్టర్ల నిద్దరించారు. విష్ణువర్ధన్ మృతదేహాన్ని కేజీహెచ్ పోస్టుమార్టంకి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నా నైట్ రౌండ్ ఎస్.ఐ రామకృష్ణ పూర్తి వివరాలు తెలియజేస్తుంది.

1. భారతదేశంలోని అగ్రశ్రేణి 35 కంపెనీల చైర్మన్లతో పాటు 24 దేశాలలోని రాయబారులు GISకి హాజరవుతారు.

2. మన కొత్త ఎక్జిక్యూటివ్ క్యాపిటల్ లో వ్యాపారవేత్తలకు ఆతిథ్యం ఇవ్వడానికి ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి.

3. అభివృద్ధి మరియు పెట్టుబడి ఫలాలు కేవలం విశాఖపట్నం లేదా ఉత్తరాంధ్రకే పరిమితం కావు, విశాఖపట్నం. రాజధానిగా మారడానికి ఇప్పటికే అన్ని లక్షణాలను కలిగి ఉన్నందున, ఈ ఎంపికతో మొత్తం రాష్ట్రానికి ప్రయోజనం చేకూరుతుంది. Vizag is the City of Destiny. ఇది భారతదేశపు మొట్టమొదటి Naval Base, భారతదేశంలోని రెండు అతిపెద్ద పోర్టులు (విశాఖపట్నం మరియు గంగవరం) మరియు Oldest పిఎయిర్డ్ (హిందుస్థాన్ షిప్యార్డ్ లిమిటెడ్) విశాఖలోనే ఉన్నాయి. ఈ-సెంట్రిక్, టెక్ తమ్మిన. ఇన్ఫోసిస్, మిరాకిల్ సాఫ్ట్వేర్ సిస్టమ్స్, సాఫ్ట్ స్ట్రిప్, చూపుల్, సింబయోసిస్, ప్రాస్పెక్ట్, విప్రో, ఇన్ఫోసిస్ మొదలైన సంస్థలతో విశాఖపట్నం తూర్పు తీరంలో ఐటి హబ్ గా మారే మార్గంలో ఉంది.

శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి మహా స్వామివారిని కలిసిన రత్నాకర్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయం లో శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకరాచార్య శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి మహాస్వామి వారిని అనకాపల్లి వై. సి. పి. పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ దర్శించారు. అనంతరం స్వామివారిని దర్శించుకునేందుకుశ్రీ నూకాంబికా అమ్మవారి దేవస్థానానికి విచ్చేయుమని ఆహ్వానించారు. అందుకు స్వామీజి అంగీకరించి గురువారం మధ్యాహ్నం 3:00 గంటలకు విచ్చేయుటకు అంగీకరించారు.అమ్మవారి భక్తులు ప్రజలు యావన్మంది విచ్చేసి స్వామివారిని దర్శించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని రత్నాకర్ కోరారు ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణకుమార్, ఆలయ కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు,, కోశాధికారి శ్రీధరాల సోమరాజు, ఉత్సవ కమిటీ చైర్మన్ పుప్పల శ్రీనివాసరావు. తమ్మన రవికుమార్, డాక్టర్ సురేష్ కుమార్, గ్రంధి మాణిక్యం, గుండ శ్రీరామ్, అన్నం రాజశేఖర్, కాశీపతి, కొత్త గోపాలకృష్ణ, కోదూరి త్రినాథ్, భక్తులు పాల్గొన్నారు.

పీడీఎఫ్ అభ్యర్థిని గెలిపించండి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల్లో పీడీఎఫ్ అభ్యర్థి కోరెడ్ల రమాప్రభను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సీఐటీయూ నేతలు జి.వెంకట రమణ,బీవీ రమణ. పి.సన్యాసి రావు, బీ.సూరిబాబు లు కోరారు. ఈమేరకు పార్వతీపురం చర్చి వీధిలో పట్టభద్రుల ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, రైతు, నిరుద్యోగ, విద్యార్థులు హక్కుల రక్షణ కోసం పీడీఎఫ్ అభ్యర్థి ని గెలిపించాలని కోరారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి, విభజన హామీల సాధన కోసం పోరాడే వారిని గెలిపించాలని విజ్ఞప్తి చేసారు.

మావూరి వెంకట రమణ స్నేహసంధ్య ఏజ్ కేర్ ఫౌండేషన్‌కు 50 లక్షలు విరాళంగా అందజేసిన మావూరి వెంకటరమణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఈరోజు గంభీరంలోని స్నేహ సంధ్య ఏజ్ కేర్ ఫౌండేషన్ 4వ స్టాల్‌కు పూజలు నిర్వహించగా, మావూరి వెంకట రమణ నేటి ఉదయం మార్చి 12 తేదీ బుధవారం ఉదయం 6.30 గంటలకు కాంక్రీట్ పోయడం ప్రారంభించారు.

వయో వృద్ధుల సంరక్షణ సౌకర్యాల నిర్మాణానికి ఆతను 50 లక్షలు విరాళంగా ఈరోజు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఏజ్ కేర్ ఫౌండేషన్ కమిటీ సభ్యులు జి.సాంబశివరావు డా.ఎన్.ఎస్.రాజు, మరియు ఓ.నరేష్ కుమార్ లు పాల్గొన్నారు.

నూతన దంపతులను ఆశీర్వదించిన సీఎం జగన్

నిడదవోలు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. ఎమ్మెల్యే జి. శ్రీనివాస్ నాయుడు కుమార్తె రిసెప్షన్ వేడుకల్లో పాల్గొన్నారు. దీనిలో భాగంగా బుధవారం తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు పర్యటనకు బయల్దేరివెళ్లిన సీఎం జగన్.. నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ఉదయం 10 గంటల ప్రాంతంలో తాడేపల్లి నుంచి నిడదవోలుకు బయల్దేరి వెళ్లిన సీఎం జగన్‌కు సుబ్బరాజుపేట హెలిప్యాడ్ వద్ద ఎమ్మెల్యే జి. శ్రీనివాస్ నాయుడు, జిల్లా కలెక్టర్ మాధవీలత, ఎస్పీ సుధీర్ కుమార్‌లు ఘన స్వాగతం పలికారు. ఉదయం 11 గం.లకు వివాహ రిసెప్షన్ వేదికకు చేరుకున్న సీఎం జగన్.. వధూవరులను ఆశీర్వదించారు. హోం మంత్రి తానేటి వనిత, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి వేణుగోపాల కృష్ణ, జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా, ఎంపీ మర్గాని భరత్ , పలువురు ప్రజా ప్రతినిధులు వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొన్నారు.

పేద వర్గాల ప్రజల బ్రతుకులు మార్చిన వైసీపీ ప్రభుత్వం

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ప్రజందరికీ మరింత అండగా నిలిచి వారి అవసరాలను గుర్తించి వాటిని పరిష్కరించే బృహత్తర బాధ్యత ప్రతీ ఒక్క గృహ సారథులుపై కలదు ఎమ్మెల్యే అలజంగి జోగారావు ప్రతీ కుటుంబాన్ని ప్రభుత్వానికి అనుసంధానం చేసి వారికి ఆసరాగా నిలవాలన్నదే ప్రతీ గృహ సారది యొక్క ప్రధాన కర్తవ్యం ఎమ్మెల్యే అలజంగి జోగారావు పార్వతీపురం పురపాలక సంఘం 10వ వార్డు సచివాలయం పరిధిలో గల 19వ వార్డు గృహ సారుదులతో ప్రత్యేక సమావేశమై వారి బాధ్యతలపై దిశానిర్దేశం చేసిన ఎమ్మెల్యే అలజంగి జోగారావుపార్వతీపురం పురపాలక సంఘం పరిధిలో గల 15 వార్డు సచివాలయంల వారీగా గృహ సారదులతో వరుస పరిచయ సమీక్ష కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్న స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు బుధవారం నాడు బెలగాం ప్రాంతంలో వైకేఎం కాలనీలో 10వ వార్డు సచివాలయం నకు చెందిన 19వ వార్డు కన్వీనర్లు, గృహ సారథులు కార్యకర్తలతో కలిసి నిర్వహించిన గృహసారదుల పరిచయ వేదిక కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జోగారావు పాల్గొని గృహ సారథులను ఒక్కొక్కరిగా పరిచయం చేసుకొని వారి వివరాలను అడిగి తెలుసుకుని వారి యొక్క బాధ్యతలను, విధి విధానాలను మరియు పార్టీ అభివృద్ధిలో వారి భాగస్వామ్యం పై వివరించడంతో పాటు ఈనెల నెల 18వ తేదీ నుంచి గృహ సారథులు ఇంటి ఇంటికి వెళ్లి నిర్వహించ బోయే "జగన్ అన్న మా భవిష్యత్తు" ప్రచార కార్యక్రమం నిర్వహణపై అనుసరించాల్సిన విధి విధానాలపై వారికి సవివరంగా వివరించడం జరిగింది.పురపాలక సంఘంలో వైసీపీ పార్టీని మరింత బలోపేతం చేస్తూ వచ్చే ఏడాది రానున్న 2024 సాధారణ ఎన్నికల్లో వైసిపి పార్టీ ఘన విజయం సాధించడమే ప్రధాన కర్తవ్యంగా చేసుకుని సీఎం వైఎస్ జగన్ ని మళ్లీ సీఎం గా గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్క కార్యకర్త, నాయకులపై కలదు అని అందుకు ముందుగానే పార్టీ కేడర్ అంతా సమాయత్తం అవ్వాలి అని మరీ ముఖ్యంగా సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు మీ మీ పరిధిలో గల ప్రతీ ఇంటి ఇంటికి వాలంటీర్లు సహకారంతో వెళ్లి వారి యొక్క అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడం, ఆలానే ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను కూడా వివరించడంతో పాటుగా ప్రత్యేకంగా వారికి ఈ మూడున్నరేళ్ళ కాలంలో అందచేసిన సంక్షేమ పథకాలను వివరించి ప్రతీ కుటుంబం నుంచి ప్రజలందరి పూర్తి మద్దతు కోరుతూ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గారిని మళ్లీ సీఎం గా గెలిపించు కోవాలని అందుకు వారి దీవెనలు అందివ్వాలి అని కోరుతూ రానున్న కాలంలో పార్టీ కార్యక్రమాలలో పాల్గొనాలి అని ఎమ్మెల్యే కేడర్ కు దిశా నిర్దేశనం చేయడం జరిగినది.ఈ పరిచయ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, పట్టణ జేసీఎస్ కన్వీనర్ గొర్లి మాధవరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ వానపల్లి శంకర్రావు, వార్డుల కౌన్సిలర్లు తెలుగు బోడయ్య, ఏస్ లావణ్య, వై త్రినాథ, ఏఎంసి డైరెక్టర్ జి గాయత్రి, వైసీపీ సీనియర్ నాయకులు సచివాలయం కన్వీనర్లు అర్వీఎస్ కుమార్, బి ఆదినారాయణ, చండక సూర్యప్రకాశ్, కే వేణు, డి దేవి ఏం తవిటి నాయుడు, వార్డు గృహ సారథులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'విజన్ ఆర్టి' తో కేన్సర్ కు ఒమేగా లో మెరుగైన చికిత్సలు

అరిలోవ, (విశాఖ సమాచారమ్): ఒమేగా హాస్పిటల్లో "విజన్ ఆర్టి(సర్జేస్ గైడెడ్ సిస్టమ్)ని ఉపయోగించి 2000 మంది క్యాన్సర్ రోగులకు విజయ వంతంగా చికిత్సను అందించినట్లు హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ రవి శంకర్ తెలిపారు. ప్రపంచ స్థాయి సదుపాయాలతో, అత్యంత అధునాతన టెక్నాలజీతో క్యాన్సర్ కు చికిత్సను అందించడంలో ఒమేగా హాస్పిటల్, నగరంలో అగ్రగామిగా నిలిచిందని ఇప్పటి వరకూ విజన్ ఆర్టి ద్వారా 2000 మందికి పైగా క్యాన్సర్ రోగులకు చికిత్స అందించిందని బుధవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ విధానం వల్ల రోగికి కలిగి అసౌకర్యాన్ని, బాధను తగ్గించవచ్చని, ఆర్టిఫిషియన్ ఇంటిలిజెన్స్ ద్వారా ఇది పనిచేస్తుందన్నారు. ప్రత్యేకమైన వీడియో మోడ్ విధానం వల్ల రోగి కదలికలను గమనిస్తూ చికిత్స ఇవ్వడం జరుగుతుందని,మెదడులోని చాలా చిన్న కణితులను స్టీరియోటాక్టిక్ రేడియోషన్ ద్వారా చికిత్స చేయటం సులభమన్నారు. ఈ కార్యక్రమంలో ఒ మేగా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ బి. రవి శంకర్, జిఎం. కె.వి సుబ్రమణ్యం రావు, డైరెక్టర్ విజన్ ఆర్. టి లక్ష్మీనరసింహ, క్లినిక్ అప్లికేషన్ స్పెషలిస్ట్ రమేష్ కృష్ణ, వీఫ్ మెడికల్ ఫిజికల్ లిస్ట్ కె. ఆనంద్ కృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కూంద్రం గ్రామంలో స్థానిక యూనియన్ బ్యాంక్ రోడ్డు వద్ద నూతనంగా నెలకొల్పిన శ్రీ వెంకటేశ్వర విద్యానికేతన్ పాఠశాల ప్రారంభ ఉత్సవ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బి.వి.సత్యవతి డాక్టర్ విష్ణుమూర్తి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ విద్యార్థులకు మంచి విద్యని అందించి వారి భవిష్యత్తుని చక్కదిద్డి, తల్లిదండ్రుల మన్న నపాంది ఈ పాఠశాల దినదిన అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ భారతి ,కరెస్పాండెంట్ చిన్నారావు , పాఠశాల సిబ్బంది మరియు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు జిల్లాలో పక్కా ఏర్పాట్లు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి,ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గానికి ఈనెల 16 తేదీన జరిగే ఎన్నికలకు జిల్లాలో ప్రతిష్టమైన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. బుధవారం అనకాపల్లి, ఏ.ఎస్.ఆర్, విజయనగరం, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల కలెక్టర్లతో రిటర్నింగ్ అధికారి విశాఖపట్నం జిల్లా కలెక్టర్ డా. ఏ. మల్లికార్జున వీడియో కాన్ఫరెన్స్ లో ఎన్నికల నిర్వహణ పై సమీక్షించారు. అనకాపల్లి నుండి కలెక్టర్ తో పాటు పోలీస్ సూపరింటెండెంట్ గౌతమి సాలి పాల్గొన్నారు. జిల్లాలో 49 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వాటిలో 44 రెగ్యులర్ కాగా 5 ఆక్సిలరీ కేంద్రాలని తెలిపారు.28 ప్రదేశాల్లో ఏర్పాటు చేశామని 21 సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించామని చెప్పారు. అనకాపల్లి లో గల 194 పీఎస్ లో అత్యధికంగా 1393 మంది ఓటర్లు ఉండగా పరవాడ ఉక్కునగరంలో ఉన్న 203 పీఎస్ అత్యల్పంగా 85 మంది ఓటర్లు ఉన్నారని చెప్పారు. జిల్లాలో 42,714 ఉన్నారని పీఠాలో 28,370 మంది పురుషులు 14, 338 మంది స్త్రీలు కాగా ఇతరులు 6గురు ఉన్నారని వివరించారు. ఎస్పీ గౌతమి సాలి మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా జిల్లాలో ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తును గూర్చి తెలిపారు. సమస్యాత్మక కేంద్రాల పట్ల ప్రత్యేక దృష్టి సారించినట్లు, చేపట్టిన ఇతర ముందస్తు భద్రతా చర్యలను గూర్చి చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సహాయ రిటర్నింగ్ అధికారి, డిఆర్ఓ పి. వెంకటరమణ, సిపిఓ జి.రామారావు, జి ఎస్ వి ఎస్ అధికారి మంజులవాణి తదితరులు పాల్గొన్నారు.

ఓటమి భయంతో టిడిపి సభలను అడ్డుకుంటున్న వైసీపీ

అరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 9,10,11,12,13 వార్డుల టిడిపి నేతల ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ హోం శాఖ నిమ్మకాయల చిన్న రాజప్ప, విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్న రాజప్ప మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక పాలన చేస్తూ, రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కి ప్రజా ధారణ కోల్పోయిందని. టిడిపి ప్రభంజనాన్ని చూసి తట్టుకోలేక తెలుగుదేశం పార్టీ నిర్వహించే పాదయాత్రలు సమావేశాలకు అడ్డుకట్ట వేస్తుందని విమర్శించారు. బుధవారం ఉదయం ఆయన పదవ వార్డులో ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావు ను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన తో ప్రజలు విసుగెత్తిపోయి ఉన్నారని, ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయ ఢంకా మోగించి వైసీపీకి బుద్ధి చెబుతుందన్నారు. టిడిపి పాత్రుల భయం వైసీపీకి ఉందని ,అందుకే టిడిపి ఒంటరిగా పోటీ చేయాలని పరోక్షంగా జగన్ సూచిస్తున్నారని ఎద్దేవా చేశారు. తెలుగుదేశం పార్టీ అందర్నీ కలుపుకుపోయే మనస్తత్వం అని, ఈ విషయాన్ని తప్పుడు దృక్పథం ఆలోచించడం జగన్ కుటిల బుద్ధికి నిదర్శనమన్నారు. ఆయనతోపాటు పదో వార్డ్ కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్, మాజీ కార్పొరేటర్ ఒమ్మి సన్యాసిరావు, విశాఖ పార్లమెంటరీ ఎస్సీ సెల్ అధ్యక్షులు, 9,వార్డు టిడిపి ఇన్చార్జ్ బుడుమూరి గోవింద్, వార్డు అధ్యక్షులు రాంబాబు, 12వ వార్డు ఇంచార్జ్ ఒమ్మి అప్పలరాజు, వార్డు అధ్యక్షులు గాడి సత్యం, బాదురు బాలరాజు, విశాఖ పార్లమెంటరీ సెక్రెటరీ ఏదువాక సన్యాసిరావు, ఒమ్మిపాలరావు,13వ వార్డు టిడిపి యువత అధ్యక్షులు తురకపూడి బాలస్వామి, ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి ఎమ్మెల్సీ అభ్యర్థిని మంచి మెజార్టీతో గెలిపించాలని కోరారు.

బాలికల గురుకుల పాఠశాల జూ.. కళాశాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించిన ఉమ్మడి జిల్లాల సమన్వయకర్త బి. చంద్రావతి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మన్యం జిల్లాలోని కొమరాడ మండలం లో ఉన్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ బాలికల గురుకులాన్నిబుధవారం పార్వతీపురం, విజయనగరం జిల్లాల సమన్వయ కర్త బి. చంద్రావతి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల పరిసరాలు, తరగతి గదులు భోజనశాల యొక్క పరిసరాలు, విద్యార్థుల భోజనం అన్నింటినీ పరిశీలించడం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయుల యొక్క రికార్డులను,పరీక్షా పత్రాలను పరిశీలించి సంతృప్తిని ఆమె వ్యక్తం చేశారు. 10 వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు జరగబోయే పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులు ఎలా సిద్ధమవ్వాలి పరీక్షలను ఎలా రాయాలి అనివాటికి సంబంధించిన కొన్ని సంహాలు, సూచనలు విద్యార్థులకు ఇవ్వడం జరిగింది. నేషనల్ లెవల్ ఒలింపియాడ్ నిర్వహించిన పరీక్షలో ఎంపికైన 24 మంది పైన్స్., 37 మంది ఇంగ్లీష్.,లెక్కలులో 7 గురు బంగారు పతకాలు సాధించిన విద్యార్థులను డి.సి.ఒ చంద్రావతి సత్కరించడం జరిగింది.5 వ తరగతి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాల గురించి విద్యార్థులకు వివరించి 23.4. 2023 వరకు ధరఖాస్తులను పెట్టుకోమని చెప్పడం జరిగింది. అంతేకాకుండా పాఠశాలలో జరిగిన ఫ్యారెవెల్ పార్టీ లో విద్యార్థులతో కలసి పాల్గొనడం జరిగింది.ఈ పార్టీ లో విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు చూసారుల మనసును ఆకట్టుకున్నాయి అని ఉమ్మడి జిల్లా ల సమన్వయకర్త బి.చంద్రావతి సంతోషాన్ని వ్యక్తపరిచారు. అనంతరం పిల్లలు ఉపాధ్యాయులతో కలిసి పాఠశాల ఆవరణలోఉన్న కిచెన్ గార్డెన్ ను సందర్శించారు. ఆ కిచెన్ గార్డెన్లో ఉన్న ఆకుకూరలు కాయగూరలు పండ్ల మొక్కలను చూసి సంతోషాన్ని వ్యక్తపరిచారు పిల్లలు ఉపాధ్యాయులతో కలిసి కిచెన్ గార్డెన్లో మొక్కలంటే కార్యక్రమాన్ని సమన్వయకర్త డి చంద్రావతి చేపట్టారు ఈ కార్యక్రమం లో డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ బాలికల గురుకులం ప్రిన్సిపాల్ రజనికుమారి తోపాటు భోధనసిబ్బంది భోధనేతర సిబ్బంది పాలోన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488